ఈనాడు
సూర్యాపేట
మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు



జిల్లాలోని పలు ప్రాంతాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. యువతీ యువకులు, విద్యార్థులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో ఒకరికొకరు పోటీపడ్డారు. పాఠశాలలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ఆధ్యాత్మిక కేంద్రాలు కృష్ణుడి వేషధారణ పోటీలను నిర్వహించాయి. - 3లో

గప్‌చుప్‌గా గుప్పు గుప్పు



ఆలేరు, న్యూస్‌టుడే

యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ 'మత్తు' ఛాయలు బయటపడ్డాయి. కొద్ది నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారం సోమవారం పోలీసుల దాడులతో బహిర్గతమైంది. ఒకవైపు డ్రగ్స్ సమస్య రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టించగా.. యాదాద్రి భువనగిరి జిల్లాలో హుక్కా వ్యవహారం బయటపడడం.. పోలీసుల దాడుల్లో వందలాది ప్యాకెట్లు (హుక్కాలో వాడే పదార్థాలు) లభించడం చర్చనీయాంశమైంది. భువనగిరి (మిగతా 7లో)

చేనేత.. వయ్యారాల కలబోత

రష్మీఠాకూర్.. మిస్ ఏషియా ఇంటర్నేషనల్. ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ చేశారు. ఏడాది పాటు పోచంపల్లి, హ్యాండ్లూమ్ పార్క్ వస్త్రాలకు ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. ఇందుకు ఆమె స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. – మధ్యపత్రంలో



ఎత్తిపోతలకు రూ.49కోట్లు

- నిధులు విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- గుర్రంబోడు ఎత్తిపోతల తరలింపునకు ప్రారంభమైన టెండర్ల ప్రక్రియ
- 'ఈనాడు' కథనానికి స్పందన

ఎగువ ప్రాంతానికి తరలించనున్న మఠంపల్లి మండలంలోని గుర్రంబోడు ఎత్తిపోతల



మఠంపల్లి, న్యూస్‌టుడే:

పులిచింతల జలాశయంలో ముంపునకు గురవుతున్న నాలుగు ఎత్తిపోతల పథకాలను ఎగువ ప్రాంతాలకు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు విడుదల చేసింది. మఠంపల్లి మండలంలోని గుర్రంబోడు ఎత్తిపోతలతో పాటు మేళ్లచెరువు మండలంలోని అడ్లూరు, చింత్రియాల, రేబల్లె ఎత్తిపోతల పథకాల పునర్నిర్మాణాలకు రూ.49కోట్లు మంజూరయ్యాయి. 1998, 2000 మధ్య కాలంలో నిర్మించిన ఈపథకాల పరిధిలో సుమారు 4,500 ఎకరాల వరకు భూములు సాగవుతున్నాయి. పులిచింతల ప్రాజెక్టులో నీరు నిల్వ చేసిన సమయంలో, వరదలు సంభవించిన సందర్భాల్లో ఈ పథకాలు ముంపునకు గురయ్యాయి. కొన్ని గ్రామాల రైతులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ నేపథ్యంలో వీటిని సురక్షిత ప్రదేశాల్లో పునర్నిర్మించాలన్న డిమాండ్ రైతుల నుంచి రావడంతో ఇక్కడి ఐడీసీ అధికారులు రూ.49కోట్లతో ఆంధ్రప్రదేశ్ (మిగతా 7లో)

ఎత్తిపోతలకు నిధుల కేటాయింపు ఇలా..

ఎత్తిపోతల	ఆయకట్టు (ఎకరాల్లో)	కేటాయించిన నిధులు (రూ.కోట్లలో)
గుర్రంబోడు	2,700	8.91
అడ్లూరు	510	12.70
చింత్రియాల	720	12.70
రేబల్లె	550	14.70



ప్రసవ సమయంలో శిశువు మృతి

బాధితుల ఆందోళన ★ వైద్యురాలిపై కేసు –2లో

నాలాలో మరో మృత శిశువు

వారంలో రెండో ఘటన 2లో



రెండు కిలోల గంజాయి స్వాధీనం

వివరాలు.. 2లో

పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం



తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో 104 మీటర్ల జాతీయజెండా ప్రదర్శన – 16లో

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు, ఎస్పీ
- జాతీయ జెండాను ఎగురవేయనున్న మంత్రి జగదీష్‌రెడ్డి
- ఉమ్మడి జిల్లాలో 12 మంది ఉద్యోగులకు రాష్ట్రస్థాయి ప్రశంసా పత్రాలు

సూర్యాపేట: స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సూర్యాపేట పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణం ముస్తాబైంది. తెలంగాణలో నూతన జిల్లాలు ఏర్పాటయ్యాక మొదటిసారి వేడుకలు నిర్వహించనున్నారు. కవాతు మైదానంలో జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన భద్రతా దళాలు సన్నాహక కవాతును వరుసగా రెండో రోజూ కొనసాగించాయి. రెండు రోజులుగా సూర్యాపేటలో వర్షం కురుస్తోంది. దీంతో మైదానం చిత్తడిగా మారింది. దీనిని వేడుకల నిర్వహణకు అనువుగా మార్చడానికి కార్మికులు శ్రమిస్తున్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను (మిగతా 7లో)

కార్యక్రమాలు ఇలా..

పంద్రాగస్టు వేదిక: సూర్యాపేట పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణం
పతాకావిష్కరణ సమయం: ఉదయం 9 గంటలకు..
ఆవిష్కర్త: జగదీష్‌రెడ్డి, మంత్రి
10.45 గంటలకు: విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, శకటాల ప్రదర్శన
అనంతరం ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ



సూర్యాపేట: కవాతు మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్, ఎస్పీ పరిమళ తదితరులు

క్లిక్‌మనిపించుకో.. ఈనాడుతో పంచుకో..

అందమైన పల్లెలు.. ప్రకృతి అందాలు.. జీవం నిండిన చిత్రాలు.. హృదయాన్ని తాకే భావాలు.. ఇలా.. భిన్న కోణంలో, విభిన్నంగా ఉండి.. చూడగానే ఆకట్టుకునే



ఛాయాచిత్రాలను మీరు తీశారా?. వాటిని ఇతరులతో పంచుకునే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తుంది. మీరు పంపిన వాటిల్లో ఉత్తమ ఛాయాచిత్రాన్ని ఎంపికచేసి ఈనెల 19న ఫొటోగ్రఫీ దినోత్సవం రోజున ప్రచురిస్తాం. ఈనెల 17లోపు మీ పేరు, ఊరుతోపాటు చిత్ర వివరాలను కింది నంబరుకు వాట్సప్ లేదా మెయిల్‌కు పంపవచ్చు.

వాట్సాప్ నెంబర్: 8008003609
మెయిల్ ఐడి: nalgondadesk@eenadu.net



మేనకోడలు సాయివైష్ణవి పెళ్లి వేడుకలో డా.ఝాన్సీ, డా.విజయ్‌కుమార్ వారి కుమారుడు హర్ష



విజయ్‌కుమార్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న నోముల నర్సింహయ్య

అదే విషాదం..

రెండేళ్ల క్రితం ఇదే నెలలో రోడ్డు ప్రమాదంలో తమ్ముణ్ణి కోల్పోయిన వైద్యురాలు

ఇప్పుడు భర్త, తల్లి ప్రాణాలు అనంత వాయువుల్లో...

కట్టంగూరు, కొత్తగూడెం రామవరం, న్యూస్‌టుడే: రెండేళ్ల క్రితం సరిగ్గా ఇదే నెలలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో తన తమ్ముణ్ణి పోగొట్టుకుందా వైద్యురాలు. ఇప్పుడు అదే నెలలో రోడ్డు ప్రమాద రూపంలోనే తన భర్తనూ, తల్లిని కోల్పోయింది. తానూ మృత్యువుతో పోరాడుతోంది. మేనకోడలికి శనివారం వైభవంగా వివాహ వేడుకను జరిపించి, ఆ వేడుకలో భాగంగానే చేస్తున్న ప్రయాణంలోనే ఆమె భర్త, తల్లి మృత్యువాత పడటం హృదయ విదారకమైంది. నల్గొండ జిల్లా కట్టంగూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు ఝాన్సీలక్ష్మి భర్త మద్దికాయల విజయ్‌కుమార్, వైద్యురాలి తల్లి సావిత్రీబాయి దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడ్డ ఝాన్సీలక్ష్మి హైదరాబాద్‌లో చికిత్స పొందుతోంది.

కొత్తగూడెం వాసి డా.ఝాన్సీలక్ష్మి ప్రసూతి వైద్య నిపుణురాలు. కాన్పులకు సంబంధించి పలు సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించిన ఈమె సమీప ప్రాంత వాసులకు చిరపరిచితురాలు. రెండేళ్ల క్రితం ఆగస్టు నెలలో ఈమె తమ్ముడు శ్రీహరి బైక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పుడు ఇదే నెలలో జరిగిన ప్రమాదంలో భర్త, తల్లిని ఆమె కోల్పోయారు. కొంతకాలం క్రితం ప్రమాదంలో చనిపోయిన తన తమ్ముడి కుమార్తె సాయివైష్ణవి వివాహాన్ని జరిపించి, 14న సాయంత్రం జడ్చర్లలో రిసెప్షన్‌కు హాజరయ్యేందుకు భర్త, తల్లి, తనతో పాటే ఉండే శోభతో కలసి ఝాన్సీలక్ష్మి కారులో బయల్దేరారు. కారు డ్రైవర్ రాకపోవడంతో డా.విజయ్‌కుమార్ వాహనాన్ని నడిపినట్లు సన్నిహితులు పేర్కొంటున్నారు. ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. కొత్తగూడెం సింగరేణి ప్రధానాసుపత్రిలో ప్రసూతి వైద్యురాలిగా పనిచేసిన ఝాన్సీలక్ష్మి తన ఏకైక కుమారుని పేరిట ప్రసూతి ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. సోమవారం ఆమెకు ప్రమాదం జరిగిందని తెలియడంతో ఆస్పత్రి వద్దకు పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకున్నారు. గూడెంలోని పలువురు వైద్యులు ఆమెకు అందుతున్న చికిత్స విషయమై ఆరాదీశారు. ఝాన్సీలక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై హైదరాబాద్ ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రి న్యూరోసర్జన్ డా.జలీల్‌తో మాట్లాడగా, ప్రమాదంలో మిడ్ బ్రెయిన్‌లో గాయాలు అయ్యాయని, వెంటిలేటర్‌పై ఉంచామన్నారు. ప్రస్తుతం పర్యవేక్షణలో ఉన్నారని, ఆపరేషన్ చేసిన తరువాత స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రమాదంలో మృతిచెందిన డా.విజయ్‌కుమార్‌కు ఫిజిషియన్‌గా మంచి పేరుంది. నర్సంపేట శాసనసభ్యుడిగా 5సార్లు సేవలందించడమే కాక మద్దికాయల ఓంకార్ కుమారుడు కావడం గమనార్హం. నెల రోజుల క్రితమే ఒప్పంద ప్రాతిపదికన కొత్తగూడెం వైద్యశాలలో సేవలందిస్తున్నారు. సౌమ్యంగా వ్యవహరించే వైద్యుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబంలో వేడుకలు జరిగి మూడు రోజులు కూడా గడవకముందే రోడ్డు ప్రమాదం రూపంలో ఆ కుటుంబంలో ఇద్దరు మృతి చెందటంపై స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద వార్త తెలియగానే పట్టణ వైద్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో గూడెంలోని ఆమె నివాసం వద్దకు చేరుకున్నారు.

* కొత్తగూడెం శాసనసభ్యుడు జలగం వెంకటరావు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర నాయకుడు కూనంనేని సాంబశివరావు, నాయకులు సాబీర్‌పాషా విచారం వ్యక్తం చేశారు.



మృతుడు విజయ్‌కుమార్



మృతురాలు సావిత్రీబాయి



సంఘటన స్థలంలో ఎమ్మెల్యే వీరేశం

నాలాలో మరో మృత శిశువు

● వారంలో రెండో ఘటన

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: సూర్యాపేట 60 ఫీట్ల రోడ్డు సమీపంలోని ప్రధాన నాలాలో మరో మృత శిశువు బయటపడింది. వారం రోజుల వ్యవధిలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. అప్పుడే జన్మించిన శిశువును గుర్తుతెలియని వ్యక్తులు నాలాలో వేశారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శిశువు మృతదేహాన్ని చూసేందుకు స్థానిక ప్రజలు తరలి వచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించి, ఖననం చేయించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

ఏ తల్లి కన్న బిడ్డో...

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల మురుగు కాల్వలు, చెత్తకుప్పల్లో మృత శిశువులు ప్రత్యక్షమవడం కలకలం రేపుతోంది. వివాహేతర సంబంధమో.. ఆడ శిశువు జన్మించిందన్న కారణమో తెలియదు. కానీ,. కళ్లు తెరవక ముందే శిశువులను చిదిమేస్తున్నారు. ఇలాంటి వరుస సంఘటనలు స్థానికులను కలచి వేస్తున్నాయి. మృత శిశువులను ఆసుపత్రుల నుంచి తీసుకొచ్చి నాలాలో వేస్తున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా గర్భవిచ్ఛిత్తి చేసుకొని పడేసి ఉంటారని కొందరు స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాదిలో సూర్యాపేటలో ఇప్పటి వరకు మొత్తం ఐదు మృత శిశువులు లభ్యమయ్యాయి.

విద్యుదాఘాతంలో వ్యక్తి ...

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ శివారులోని ఫణిగిరి గుట్ట వద్ద ఎన్ఎస్‌పీ కాలువ సమీపంలో సోమవారం జరిగింది. ఎస్సై రంజిత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. . గేదెలను మేపేందుకు వెళ్లిన జువాది సోమయ్య(55) ఎన్ఎస్‌పీ కాలువ సమీపంలో ఉన్న పంగ గోపాల్ పొలం వద్ద తెగిపడి ఉన్న ఎల్‌టీ విద్యుత్తు తీగను తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. అతడి భార్య సక్కుబాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.



సోమయ్య మృతదేహం



చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	72–00	72–00
రిటైల్	86–00	87–00
డ్రెస్డ్	120–00	126–00
స్కిన్‌లెస్	142–00	148–00

రెండు కిలోల గంజాయి స్వాధీనం

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: సూర్యాపేట కేంద్రంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రెండు కిలోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సూర్యాపేట డీఎస్పీ సునీతామోహన్ సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండకు చెందిన ఎం.డి. గౌస్ కొంత కాలంగా సూర్యాపేటలోని అన్నాదురైనగర్‌లోని వరికుప్పల సూరయ్య ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఆయన గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఇన్‌స్పెక్టర్ మొగలయ్య తన సిబ్బందితో అన్నాదురైనగర్‌లోని గౌస్ అద్దెకు ఉంటున్న ఇంట్లో సోదాలు నిర్వహించారు. రెండు కిలోల గంజాయి లభించడంతో సూర్యాపేట తహసీల్దార్ మహమూద్‌అలీ సమక్షంలో పంచనామా నిర్వహించారు. గౌస్‌ను విచారించగా సూర్యాపేటకు చెందిన స్వరూప అనే మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిపాడు. ఆమెతో కలసి రెండు నెలలుగా అన్నాదురైనగర్‌లో అద్దెకు ఉంటున్నట్లు వివరించాడు. నాలుగు రోజుల కిందట అరకు సమీపంలోని లోగిలి గ్రామానికి వెళ్లి నాలుగు కిలోల గంజాయిని కిలో రూ.వెయ్యి చొప్పున కొనుగోలు చేసుకొని సూర్యాపేటకు తీసుకొచ్చినట్లు అంగీకరించాడు. సూర్యాపేటకు చెందిన బండారు రవికి కిలో, ఎం.డి. అజీజ్‌లకు కిలో చొప్పున విక్రయించాడు. మిగిలిన రెండు కిలోల గంజాయి గౌస్ వద్ద ఉంది. ఈయన గతంలో నల్గొండలో గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకొని మూడు కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో రెండు నెలల కిందట బెయిల్‌పై సూర్యాపేటకు వచ్చి స్వరూపతో కలసి సహజీవనం చేస్తున్నారని ఆమె చెప్పారు. ఈ కేసులో అజీజ్, బండారు రవి, స్వరూపలను ఇంకా అరెస్టు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.



నిందితుని వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సునీతామోహన్

ప్రసవ సమయంలో శిశువు మృతి

☛ ఆసుపత్రి ఎదుట బాధితుల ఆందోళన

☛ వైద్యురాలిపై కేసు నమోదు

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రసవ సమయంలో శిశువు మృతిచెందిన ఘటన సోమవారం సూర్యాపేట ప్రాంతీయ వైద్యశాలలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన వెంపటి సరిత రెండో కాన్పు కోసం ఆదివారం ఉదయం సూర్యాపేట ప్రాంతీయ వైద్యశాలకు వచ్చారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు సాధారణ ప్రసవం కోసం వేచి ఉండాలని సూచించారు. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో సరితకు నొప్పులు ప్రారంభమయ్యాయి. రాత్రి వేళ విధుల్లో ఉండాల్సిన వైద్యురాలు ఇంటికి వెళ్లారు. వైద్య సిబ్బంది వైద్యురాలు మమతకు ఫోనులో సమాచారం అందించారు. ఆమె ఫోనులోనే కొన్ని సూచనలు చేశారు. ఆ తర్వాత పలు మార్లు ఫోను చేసినా స్పందించలేదు. విధుల్లో ఉన్న నర్సులే ఆమెకు పురుడు పోసేందుకు ప్రయత్నించారు. చివరకు సోమవారం ఉదయం 8.30 గంటలకు సరిత మృతశిశువుకు జన్మనిచ్చింది. వైద్యురాలు ఉదయం 9.00 గంటలకు ఆసుపత్రికి వచ్చారు. రాత్రి విధుల్లో ఉన్న వైద్యురాలు ఆసుపత్రిలో లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధితులు ఆరోపించారు. ఆమె సకాలంలో వచ్చి ఉంటే తమ బిడ్డ బతికేదని శిశువు తండ్రి వెంపటి నగేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆసుపత్రి ఎదుట బంధువులతో కలసి ఆందోళనకు దిగారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితునికి సర్దిచెప్పారు. ఫిర్యాదు చేస్తే విచారించి వైద్యురాలిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు వైద్యురాలు మమతపై కేసు నమోదు చేశారు.



మృతిచెందిన శిశువు

వైద్యం అందక మృతి చెందిన గర్భిణి

శాంతినగర్ (అనంతగిరి గ్రామీణం)న్యూస్‌టుడే: మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన నూతక్కి సుధారాణి (22) సోమవారం తెల్లవారు జామున కడుపులో నొప్పి అనడంతో ఆమెను భర్త అనంతగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలో అక్కడ ఉన్న వైద్యసిబ్బంది ఆమెకు సైలెన్ బాటిల్ ఎక్కించి అరగంట పాటు చికిత్స అందించారు. అనంతరం పరిస్థితి విషమించడంతో వేరే ఆస్పత్రికి తీసుకెళ్లామని సూచించారు. ఈ క్రమంలో ఆమెను ఆటోలో కోదాడలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. వైద్య సిబ్బంది చికిత్సను అందించడంలో నిర్లక్ష్యం వహించారని, తాము వచ్చిన వెంటనే మరో ఆసుపత్రికి వెళ్లామని చెబితే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లేవారమని సుధారాణి భర్త దుర్గాప్రసాద్ ఆరోపించారు. ఈ సంఘటనపై అనంతగిరి ప్రభుత్వ వైద్యాధికారి డా.అబ్దుల్‌అలీంను వివరణ కోరగా.. మా సిబ్బంది వైద్యం సక్రమంగా అందించారని తెలిపారు. సుధారాణి బలహీనంగా ఉందని గతవారం చెకప్‌కు వచ్చిన సమయంలోనే విషయాన్ని తెలిపామని అన్నారు. ఈ సంఘటన పై మండల పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.



సుధారాణి మృతదేహం

గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా..

అలరించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కోదాడలో..

జిల్లా వ్యాప్తంగా సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు పలు ప్రాంతాల్లో ప్రజలు వేర్వేరుగా నిర్వహించారు. యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు, యువతులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి సందడి చేశారు. విద్యార్థులు, యువకులు ఉట్టిని పగలగొట్టేందుకు ప్రయత్నిస్తుండగా తోటి వారు వారిపై నీటిని చిమ్ముతూ లక్ష్యాన్ని పక్కదారి పట్టించారు. ఉట్ల వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

– న్యూస్‌టుడే, సూర్యాపేట జిల్లా బృందం




మునగాలలో ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణుడు



కోదాడలో శ్రీకృష్ణునితో గోపికలు ఇలా



నేరేడుచర్లలో



భువనగిరి: శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లి: ఆకట్టుకున్న చిన్నారులు



తుంగతుర్తి: గోపిక వేషధారణలో చిన్నారి



సూర్యాపేటలో ..



సూర్యాపేటలోని ప్రైవేటు పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



కోదాడలోని ఓ పాఠశాలలో ..



కోదాడ: కృష్ణుడు, గోపికల వేషధారణలో..



నూతనకల్‌లోని ఓ ఉన్నత పాఠశాలలో



హుజూర్‌నగర్‌లో గోపికలతో చిన్ని కృష్ణయ్య



సూర్యాపేటలో ..



కోదాడలో..



మిర్యాలగూడలో..



నూతనకల్‌లో..

హుజూర్‌నగర్

ఉత్తమ కళాకారులకు నేడు సన్మానం

మఠంపల్లి, న్యూస్‌టుడే: కళారంగానికి ఉత్తమ సేవలందించిన సీనియర్ రంగస్థల నటులను స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం సన్మానించనున్నట్లు ఎంపీపీ మల్లికంటి అంజమ్మ తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందిని ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్లు చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.



హుజూర్‌నగర్‌లో పార్వతి అమ్మవారికి కదంబ పూలతో పూజలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: స్థానిక శివాలయంలో పార్వతి అమ్మవారికి సోమవారం కదంబ పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని కదంబ వనవాసిగా చెబుతుంటారు. ఆలయ ఛైర్మన్ గుండా రామనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: సెలవులు అధికంగా వచ్చినందున ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తుల గడువు పొడిగించాలని తెదేపా మండల అధికార ప్రతినిధి ఇంజమూరి వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. సోమవారం నేరేడుచర్లలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పి.వివేక్, జయంత్, హరీష్, నిఖిల్, మాధవి, పావని తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని భాజపా మండల నాయకుడు కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

గరిడేపల్లి, న్యూస్‌టుడే: కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం జరిపించారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: టమాటా: 50, దోసకాయ: 30, దొండకాయ: 30, బెండకాయ: 40, కాకరకాయ: 40, గోకరకాయ: 40, బీరకాయ: 40, వంకాయ: 30, ఆలుగడ్డ: 30, చామగడ్డ: 40, క్యాబేజీ: 30, కీరా: 40, క్యారెట్: 80, బీట్‌రూట్: 40, క్యాప్సికం: 60, పచ్చిమిర్చి: 60.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: ఆలుగడ్డ 20, పచ్చిమిర్చి 40, వంకాయ 30, బెండకాయ 30, దోసకాయ 16, టమాటా 40, చామగడ్డ 40, గోకరకాయ 30, బీరకాయ 40, కాకరకాయ 30, క్యాబేజీ 30, దొండకాయ 30, కీరా 30, బీట్‌రూట్ 40.

సినిమాలు

హుజూర్‌నగర్: శ్రీనివాస: జయ జానకి నాయక, సాయిబాబా: నేనే రాజు నేనే మంత్రి, నేరేడుచర్ల: వెంకట్రామా: జయ జానకి నాయక

సద్వినియోగం చేసుకోవాలి

లింగగిరి(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని యాదవులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి ఎండీ ఫాతిమా, పశువైద్యురాలు సత్యవతి సూచించారు. సోమవారం లింగగిరిలో గొర్రెల పంపిణీ పథకం ద్వారా మంజూరైన గొర్రెలను లబ్ధిదారుడు సంకబుడ్డి బజారుకు అందించి మాట్లాడారు. శేఖర్, ఖాజా బషీరుద్దీన్, యూసుఫ్, యాకుబ్‌మియా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ ప్రదక్షిణలు..?

మేళ్లచెరువు, న్యూస్‌టుడే:



మేళ్లచెరువు తహసీల్దారు కార్యాలయంలో...

మేళ్లచెరువు తహసీల్దారు కార్యాలయంలో లభ్యమవ్వని ఆన్‌లైన్ పహాణీలు

రుణాలందక రైతుల ఆందోళన

రికార్డుల ప్రక్షాళనే పరిష్కార మార్గం



నాలుగు నెలల నుంచి తిరుగుతున్నా:

తల్లపురెడ్డి నాగిరెడ్డి, బాధిత రైతు, వేపలసింగారం

నాకు సర్వే నంబరు 1246లో 1.30 ఎకరాల మాగాణి భూమి ఉంది. ఆ భూమి మీద రుణం తీసుకుందామని బ్యాంకుకు వెళ్లా. ఆన్‌లైన్ పహాణీ కావాలన్నారు. సరే తీసుకెళ్దామని వచ్చా. నీ భూమి ఆన్‌లైన్‌లో ఎక్కలేదు. అది ఎక్కించాలి అన్నారు. ఇక అంతే. ఇప్పటికి నాలుగు నెలలైంది. ఇంతవరకు అదిగో ఇదిగో అంటున్నారు. కానీ.. పని కావటం లేదు. పోనీ సమస్య ఏదైనా ఉందా అంటే అదీ లేదు. రావటం పోవటం తప్ప ఏమీ జరగటం లేదు. నాలుగు రోజులు గడిస్తే బ్యాంకు వారు రుణం ఇచ్చే పరిస్థితి కూడా ఉండదు. మాలాంటోళ్లు రోజూ పదులు సంఖ్యలో వచ్చిపోతున్నారు.



ఎన్నాళ్లు తిరగాలో అర్థం కావటం లేదు..:

కర్నాటి శ్యాంసుందర్‌రెడ్డి, రైతు, మేళ్లచెరువు

మేము 849 సర్వే నంబరులో ఉన్న ఎకరం భూమిని కొనుగోలు చేశాం. 2004లోనే కోర్టు ఉత్తర్వుల మేరకు నిర్వహించిన పాట ద్వారా కొనుగోలు చేశాం. సదరు రైతుకు పైకం కూడా చెల్లించి మా నాన్న వీరారెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. 2013-14 వరకు చేతిరాత ద్వారానే పహాణీలు ఇచ్చారు. బ్యాంకు రుణాలు తీసుకున్నాం. ఇప్పుడు ఆన్‌లైన్ పహాణీలు అడుగుతున్నారు. రెవెన్యూ ఆఫీసుకొస్తే పని కావటం లేదు. ఎన్నాళ్లు తిరగాలో అర్థం కావటం లేదు. అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్టుంది మాపని. ఎందుకు పనిచేయటం లేదో మాకే అర్థం కావటం లేదు.

➡ ఇదీ ఉమ్మడి మేళ్లచెరువు మండలంలో రైతుల పరిస్థితి. మేళ్లచెరువు, చింతలపాలెం తహసీల్దారు కార్యాలయాలకు నిత్యం వందల మంది రైతులు వచ్చిపోతున్నారు. కానీ.. వారిలో సగం మంది పనులు కూడా కావటం లేదు. వారొచ్చేది కేవలం ఆన్‌లైన్ పహాణీల కోసమే. అవి కూడా ఎందుకు కావటం లేదని ప్రశ్నిస్తే.. సర్వర్ బిజీ అని ఒక సాకు. సర్వర్ బిజీ లేకున్నా.. వీఆర్వో లేదని మరో సాకు. ఒకవేళ అతను ఉన్నా.. మీ పేరు పహాణీలో లేదని.. మరో వంక. ఇలా చెప్పుకుంటూ పోతే.. నానా రకాల చిక్కులతో రైతులను రెవెన్యూ యంత్రాంగం పలు విధాలా తిప్పలు పెడుతున్నారు.

ముడుపుల బాగోతమూ..

మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో పనిచేసే కొంత మంది రెవెన్యూ సిబ్బంది చేతివాటం వల్ల కూడా రికార్డుల్లో పేర్లు మారిపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. మేళ్లచెరువు, దొండపాడు, చింతలపాలెం లలో పనిచేసిన, పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బందిలో కొంతమందిని ఇటీవల ముడుపుల వ్యవహారంపై రైతులు నిలదీసిన సంఘటనలు కూడా లేకపోలేదు. ముడుపుల బాగోతం కూడా రైతులను వివిధ రూపాల్లో ఇబ్బందులకు గురి చేయటానికి కారణంగా చెబుతున్నారు.

రికార్డులే తప్పుల తడకగా..

మేళ్లచెరువు మండలంలో సుమారు 7 వేల మంది రైతులున్నారు. వీరిలో దాదాపు సగం మంది ఇలాంటి ఇబ్బందులతోనే రెవెన్యూ కార్యాలయాలకు రావాలంటేనే భయపడిపోతున్నారు. ఈ మండలంలోని చాలా సర్వే నంబర్లకు సంబంధించి గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ సిబ్బంది నిర్వాకం వల్లనే ఇలాంటి పరిస్థితి నెలకొంది. భూమిని వాస్తవంగా సాగుచేసుకుంటున్న రైతుకు బదులు ఇతరుల పేరుతో రికార్డులో నమోదై ఉంటుంది. సదరు రైతు ఏదైనా అవసరం నిమిత్తం వెళ్లినప్పుడు మాత్రమే ఈ విషయాన్ని గ్రహించగలుగుతున్నారు. ఆ తర్వాత దాన్ని సరిచేసుకోవాలంటే.. నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే. ఈ మండలంలో భూ రికార్డుల్లో చాలా వరకు తప్పులుండటం వల్లనే రైతుల పనులు వెంటనే కావటం లేదు. రికార్డులను ప్రక్షాళన చేసేంతవరకు ఈ సమస్యలు తొలగిపోయేలా లేవు.

సాంకేతిక సమస్యల వల్లనే..: దేవకరుణ, తహసీల్దారు, మేళ్లచెరువు

రైతుల ఆన్‌లైన్ పహాణీలను అందజేయటంలో కాస్త జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. సాంకేతిక సమస్య వల్లనే ఈ పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాం. త్వరలోనే సమస్యను అధిగమించి రైతులకు ఆన్‌లైన్ పహాణీలు ఇస్తాం. కొంతమందివి రికార్డుల ప్రకారం వారి పేర్లు రావటం లేదు. తప్పులున్నాయి. వీటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం సలహాలు తీసుకుంటున్నాం.

ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ

గరిడేపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యవర్గాన్ని గరిడేపల్లిలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంబాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాదె నర్సయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్.కె.బాబు, గొట్టిముక్కల రాములు, సహాయ కార్యదర్శిగా పిల్లి శ్రీనివాస్, కోశాధికారిగా గోపనబోయిన వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ 55 ఏళ్లు నిండిన కళాకారులకు రూ.3వేల పింఛన్ అందించాలని, అన్ని మండల కేంద్రాల్లో ఓపెన్ ఆడిటోరియాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కళాకారులకు ఉచిత బస్సుపాసులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్‌ఆర్ఐల చేయూత అభినందనీయం: డీఎంహెచ్‌వో

పెంచికల్‌దిన్న(నేరేడుచర్ల) న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్ఆర్ఐల చేయూత అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తండు మురళీమోహన్ అన్నారు. సోమవారం పెంచికల్‌దిన్న పీహెచ్‌సీలో బిక్కసాని కృష్ణకుమారి ట్రస్టు సభ్యులు బిక్కసాని సుబ్బారావు, పారుపల్లి జ్యోతి రూ.లక్ష విలువైన ఈసీజీ, బీపీ, షుగర్, స్టెరిలైజేషన్ మిషన్ తదితర వైద్య పరికరాలను అందజేశారు. ఈసందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటుతో పాటు ఎన్ఆర్ఐల సహకారం తోడయితే ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగైన సేవలు అందించగలుగుతాయన్నారు. పెంచికల్‌దిన్న ఆసుపత్రిలో త్వరలో ప్రసూతి సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఖాళీలు భర్తీ చేసి మోడల్ పీహెచ్‌సీగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో సర్పంచి సుంకరి క్రాంతికుమార్, ఎంపీటీసీ సభ్యురాలు వీరమాచనేని వేణి, వసుంధర, వైద్యులు రవి, పల్లవి, ఇమ్రాన్, డీఎంహెచ్‌వో సీసీ శ్రీనివాస్, పీహెచ్ఎన్ పద్మ, వీరమాచనేని కృష్ణయ్య, కట్టా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



పెంచికల్‌దిన్నలో డీఎంహెచ్‌వోకు వైద్యపరికరాలు అందజేస్తున్న కృష్ణకుమారి ట్రస్టు సభ్యులు

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

గరిడేపల్లి, న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని.. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకే తరహా పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గరిడేపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీపీఎస్ రద్దు కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం చేపట్టే మహార్యాలీని విజయవంతం చేయాలని కోరారు. సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జెనిగల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొండా సైదులు, మండల అధ్యక్షుడు పేరబోయిన వెంకటేశ్వర్లు, పురుషోత్తం, నారాయణ, నర్సింగ్, వెంకన్న, బాస్కర్, రాములు, మట్టయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: హుజూర్‌నగర్ వెంకటేశ్వర ఇండేన్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం గరిడేపల్లి, పెంచికల్‌దిన్నె, మేళ్లచెరువు, వేపలమాధారం, తమ్మారం, పెదవీడు, హుజూర్‌నగర్ నగర పంచాయతీలో గ్యాస్ సరఫరా జరుగును.

హుజూర్‌నగర్

సామాజిక తనిఖీ

పెంచికల్‌దిన్న(నేరేడుచర్ల), న్యూస్‌టుడే: పెంచికల్‌దిన్న అంగన్వాడీ కేంద్రం -1లో సోమవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, లక్ష్యాలను గ్రామస్థులకు తెలియజేశారు. ఆడిటర్ రమేష్, సర్పంచి సుంకరి క్రాంతికుమార్, అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయినులు సుగుణ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యం

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: ఎస్సీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని నియోజకవర్గ తెరాస ఇన్‌ఛార్జి కాసోజు శంకరమ్మ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎస్సీల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నందిగామ కరుణాకర్‌ను నియమించారు. లకావత్ రామారావు, శాగంరెడ్డి సత్యనారాయణరెడ్డి, చావా వీరభద్రం, పంగా శ్రీను, హనుమానాయక్, పచ్చిపాల ఉపేందర్, రాయల వెంకటేశ్వర్లు, నాగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యం

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఏర్పాటవుతోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పారేపల్లి



హుజూర్‌నగర్‌లో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

శేఖర్ తెలిపారు. సోమవారం నేరేడుచర్లలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి ఈవేదిక పనిచేస్తుందన్నారు. సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌లో ఆదివారం టీ-మాస్‌ఫోరం ఏర్పాటుకు జరగనున్న సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు, రాజకీయ పదవులు, సామాజిక హోదాలు కల్పించాలన్నారు. కొదుమగుండ్ల నగేష్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్, నీలా రామ్మూర్తి, రంజాన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 271 ప్రజాసంఘాలతో ఆవిర్భవించిన టీ-మాస్ జిల్లా సమావేశం సూర్యాపేటలో ఆదివారం జరుగుతుందని టీ-మాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధీరావత్ రవినాయక్ తెలిపారు. సోమవారం జరిగిన ఆసంఘ నిర్మాణ సమావేశంలో సమావేశ కరపత్రాలను విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని చెప్పారు. ప్రజా హక్కులను, పత్రికా స్వేచ్ఛను కాపాడటం కోసం టీ-మాస్ పనిచేస్తుందని చెప్పారు. చింత్రియాల నాగయ్య, కస్తాల ముత్తయ్య, నందిగామ ముక్కంటి, కొండేటి శ్రీనివాస్, వీరమల్లు, ముల్కలపల్లి సీతయ్య, పల్లె వెంకటరెడ్డి, భూక్యా పాండునాయక్, శీలం శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

సూర్యాపేట అర్బన్, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలో పట్టణవాసి డాక్టర్ రామయ్య విరాళంగా ఇచ్చిన భూమిలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న నూతనంగా నిర్మించనున్న 'విప్రహిత బ్రాహ్మణ సదనం' నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యుడు చకిలం అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, బ్రాహ్మణులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని లబ్ధి పొందాలని తెలిపారు. వివిధ పథకాలకు అర్హత ప్రమాణాలు, బ్రాహ్మణ కుల ధ్రువీకరణ, తదతర పత్రాలను పొందడానికి అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కె.వి. రమణాచారి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పరిపాలనాధికారి చంద్రమోహన్, డాక్టర్ రామయ్య, సూర్యాపేట బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు చకిలం రాజేశ్వరరావు, ఆకునూరు పాండురంగారావు, కొపోల్లు యాదగిరి, పూర్ణచందర్‌రావు, కృష్ణమోహన్, డాక్టర్. రమేష్ పాల్గొన్నారు.

గుత్తేదారు నిర్లక్ష్యంతో అప్పుడు..

చుక్క నీరులేక ఇప్పుడు



మఠంపల్లిలో రూ.3కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం

- రెండు పంటలు నష్టపోయిన ఆయకట్టు రైతులు
- మూడేళ్లకు పూర్తైన ఎత్తిపోతల పనులు



సాగుకు నోచుకోని ఎత్తిపోతల ఆయకట్టు భూములు

మఠంపల్లి, న్యూస్‌టుడే: మఠంపల్లిలోని కప్పలవాగు వృథా జలాలను వినియోగంలోకి తెచ్చి 410 ఎకరాలకు సాగు నీరందించేందుకు చేపట్టిన ఎత్తిపోతల నిర్మాణ పనులు మూడేళ్లు నత్తనడకన సాగడంతో రైతులు రెండు పంటలను నష్టపోవాల్సి వచ్చింది. 2014 ఫిబ్రవరిలో రూ.3కోట్లతో ఇక్కడి సుబ్బన్న కుంట వద్ద నిర్మించనున్న ఎత్తిపోతల పనులను అప్పటి గృహనిర్మాణ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఐడీసీ అధికారుల పర్యవేక్షణలో చేపట్టిన ఎత్తిపోతలను ఏడాదిలోగా పూర్తిచేసి ఆయకట్టు రైతులకు సాగునీరందించేలా ఒప్పంద పత్రాల్లో చెబుతున్నా గుత్తేదారు నిర్లక్ష్యంతో నిర్మాణ పనులు మూడేళ్లు కొనసాగాయి. రెండేళ్ల ఆలస్యం కావడంతో రైతులు గత ఖరీఫ్‌లో వాగులో పుష్కలంగా నీరున్నా పంటలను సాగుచేసుకోలేకపోయారు. ఎట్టకేలకూ ఇటీవలే పైపులైన్లతో పాటు ఎత్తిపోతల పనులు పూర్తయ్యాయి. 60 అశ్వశక్తి మోటార్లు 2, సంప్ బావి, విద్యుత్తు నియంత్రిక ఏర్పాట్ల వంటివి పూర్తిచేశారు. మోటార్ల పనితీరును పరీక్షించాక ప్రయోగాత్మక పరిశీలన (ట్రైల్ రన్) కోసం సిద్ధం కాగా కప్పలవాగులో చుక్క నీరులేక ఆప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఫలితంగా లబ్ధిదారులు ఈ ఖరీఫ్ పంటనూ కోల్పోవాల్సి వచ్చింది. గుత్తేదారు నిర్లక్ష్యం వల్లే నిర్ణీత గడువులోగా ఎత్తిపోతల నిర్మాణం పూర్తికాలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్తు పనుల్లో జాప్యం వల్లే..:

సంతోష్, ఏఈఈ, ఐడీసీ

విద్యుత్తు లైను, నియంత్రికను ఏర్పాటు చేయడంలో పలు సమస్యలు ఎదురైనందు వల్లే నిర్ణీత గడువులోగా ఎత్తిపోతల సిద్ధం చేయలేకపోయాం. ప్రస్తుతం అన్ని పనులు పూర్తయ్యాయి. మోటార్లను పరీక్షించాం. వాగులో నీరు చేరాక ఎత్తిపోతలను ప్రారంభిస్తాం. షట్టర్ తదితర పనులు త్వరలో పూర్తిచేస్తాం. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ సమస్య ఉత్పన్నమైంది.

పనుల్లో వేగం పెంచాలని కోరాం..:

ఎం.పుల్లారెడ్డి, రైతు



పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులోగా ఎత్తిపోతల పూర్తిచేయాలని గుత్తేదారుతో పాటు అధికారులను పలుమార్లు కోరినా ప్రయోజనం లేకుండా పోయింది. వారు స్పందించి ఉంటే ఒక పంటైనా సాగుకు నోచుకనేది. ఈ ఎత్తిపోతల ద్వారా తీగలచెర్వుకు నీరు నింపుకొనే అవకాశం కలిగేది. ఆలస్యంగానైనా పనులు పూర్తయ్యాయన్న సంతోషం లేకుండా పోయింది. వాగులో నీరు లేకపోవడంతో లబ్దిదారులు నిరాశకు గురవుతున్నారు. గుండ్లపల్లి ఎత్తిపోతల ప్రారంభిస్తే వాగులోకి నీరు వచ్చే అవకాశం ఉంటుంది.

నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాలు ప్రారంభం

చింతలపాలెం (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: చింతలపాలెం పంచాయతీ నూతన కార్యాలయాన్ని సర్పంచి గోనె లక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు కర్నె వెంకటలక్ష్మి, ఉప సర్పంచి మోర్తాల సీతారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్ఐ పరమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ నాగిరెడ్డి, కోటిరెడ్డి, నారాయణరెడ్డి, సీతరాంరెడ్డి, వెంకటరెడ్డి, సృజన, మతీన్ తదితరులు పాల్గొన్నారు. దొండపాడు పంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని సర్పంచి దేశాల పద్మ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీపీ భూక్యా జామా, వైస్ ఎంపీపీ సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచి మధిర వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, సత్యం, పంచాయతీ కార్యదర్శి సైదులు, వీర్రాజు పాల్గొన్నారు.



దొండపాడులో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచి పద్మ

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



చిల్లేపల్లి వీవీఆర్ గ్లోబల్ డిస్కవరీ స్కూల్‌లో..

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలు విద్యాలయాల్లో విద్యార్థులు రాధా కృష్ణుల వేషాధారణలో అలరించారు. పాటలు, నాట్యంతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే వేడుకను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మేళ్లచెరువులోని ఐడియల్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని వీక్షకులకు కనువిందు చేశారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: హుజూర్‌నగర్‌లో వివిధ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఉట్ల పండగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాసరెడ్డి, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: నేరేడుచర్ల పినాకిల్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. గరిడేపల్లి తహసీల్దారు జయశ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



గోపికలతో చిన్ని కృష్ణుడు



హుజూర్‌నగర్ ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఉట్లు కొడుతున్న విద్యార్థులు

పాఠశాల కరస్పాండెంట్ ఎస్.కె.మదార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. నేరేడుచర్ల అంజలీ స్కూల్‌లోను కృష్ణాష్టమి వేడుకలు జరుపుకొన్నారు. ప్రిన్సిపల్ ఎ.సైదిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిల్లేపల్లి (నేరేడుచర్ల), న్యూస్‌టుడే: చిల్లేపల్లి పంచాయతీ పరిధిలోని రామగిరిలో వీవీఆర్ గ్లోబల్ డిస్కవరీ స్కూల్‌లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ వల్లంశెట్ల కోటేశ్వరరావు, జనరల్ మేనేజర్ జె.మాధవ్, ప్రిన్సిపల్ ఎం.భరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణస్వామి రచనలు చిరస్మరణీయం



కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పిట్టల అశోక్

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: నాడు రాజకీయ ఉద్యమాలపై కొర్వి కృష్ణ స్వామి చేసిన రచనలు ప్రజలను జాగృతం చేశాయని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పిట్టల అశోక్ అన్నారు. కృష్ణ స్వామి జయంతిని పురస్కరించుకుని సోమ వారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి మాట్లాడారు. కృష్ణ స్వామి హైదరాబాదు మేయర్‌గా, ఆంధ్రమహాసభ నిర్వాహకుడిగా సమాజానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. నిజాం నాటి సంస్కృతి, చరిత్రను తెలుసుకోవడానికి ఆయన రచనలను ప్రామాణికంగా తీసుకో వచ్చన్నారు. సంఘ సంస్కర్తగా పలు సంస్కరణలు తీసుకువచ్చిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంట నర్సింహ, సాధు విజయ్‌కుమార్, యాట నాగరాజు, అంకర్ల సంజీవ, పాండు, పిట్టల కనకయ్య, వెంకటేష్, బాలయ్య, మురళి, సదానంద్, బాలయ్య పాల్గొన్నారు.

ఆలయ ఛైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

మట్టపల్లి(మఠంపల్లి), న్యూస్‌టుడే: మట్టపల్లి ఆలయ ఛైర్మన్‌గా చెన్నూరు మట్టపల్లిరావు మఠంపల్లి తహసీల్దారు, ఇన్‌ఛార్జి ఈవో పి. యాదగిరి సమక్షంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవిలో ఆయన సంవత్సర కాలం కొనసాగనున్నారు. వివిధ ఆలయాల ఈవోలు టీవీ చలపతిరావు, ఎంపీ లక్ష్మణ్‌రావు, సర్పంచి కె. శ్రీనివాస్, బూర్లె లక్ష్మీనారాయణ, కె. రామయ్య, టీవీ రమణాచారి, వీఆర్వో వెంకటరామారావు, ఎ. శౌరెడ్డి, కోటిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పబ్లిక్ క్లబ్‌కు రాజకీయ రంగు పులమొద్దు'

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఉన్న పబ్లిక్ క్లబ్ సభ్యులకు రాజకీయ రంగు పులమొద్దని, ఇది పూర్తిగా ప్రైవేటు వ్యవహారమని ఆ క్లబ్ మాజీ సంయుక్త కార్యదర్శి కట్టా రవి, ఎన్నికల కమిటీ సభ్యులు టేకులపల్లి శ్రీనివాస్, సయ్యద్ సలీం అన్నారు. సోమవారం స్థానిక క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పేకాటకు నిలయంగా, నికర ఆదాయం లేని క్లబ్‌ను అభివృద్ధి బాటలో తీసుకువచ్చిన మాజీ కార్యదర్శి వేణారెడ్డిపైనే నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. 350 మంది సభ్యుల నుంచి రూ. 25వేల చొప్పున సభ్యత్వ రుసుమని నిర్ణయించి క్లబ్ అభివృద్ధికి రూ. కోటి నిధిని సమీకరించారని, ఈ నిధులలో రూ. 40 లక్షలు బ్యాంకు ఖాతాలో నిల్వ ఉన్నాయని, రూ. 50 లక్షలతో షటిల్ కోర్టు నిర్మించినట్లు పేర్కొన్నారు. ప్రతి రూపాయిని ఆదాయ, వ్యయాలతో ఆడిట్ నిర్వహించామని, ప్రతి బిల్లును సభ్యుల సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామన్నారు. 2015లో కమిటీని ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహిస్తామంటే అప్పటి ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పబ్లిక్ క్లబ్ సభ్యులు

రద్దు చేశారని చెప్పారు. సభ్యులకు ప్రెషర్ కుక్కర్లు బహుమతిగా ఇచ్చిన వాటిలో ఒక్కొక్కటిని రూ. 1600లకు కొన్నామని, ఇందులో ఒక్క రూపాయి తేడా ఉందని నిరూపిస్తే మేం దేనికైనా సిద్ధమని తెలిపారు. క్లబ్ ఆదాయ, వ్యయాల లెక్కలు చూపడానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని సభ్యుల ఆమోదం ప్రకారం ఏ సభ్యుడిని అగౌరవపరచకుండా శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు అబ్దుల్ రహీం, బైరు వెంకన్న, అంజద్ అలీ, చెంచల శ్రీను, బాలుగౌడ్, ఈద ప్రవీణ్, రావుల రాంబాబు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పేపర్ ప్లేట్స్ తయారుచేయు హైడ్రాలిక్ & పుల్లీ ఆటోమెటిక్ మెషిన్లు, నెలకు మంచి ఆదాయం. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బ్లూ ఇంపెక్స్. ✆ 076590 77712.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 90302 18788.

పేపర్ ప్లేట్స్, టీకప్స్, గ్లాస్ మీ ఇంటివద్దనే తయారు చేస్తూ అదనంగా సంపాదించండి. మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌పోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్స్. పల్లవి పేపర్ ప్లేట్స్. 81795 38429.

TENDER

SCRAP ITEMS FOR DISPOSAL

Scrap items like Mixed Assorted Iron, Manganese, Grinding Media, HRCS, Conveyor Belt, Electrical, Electrical Motor Scrap, Bearing Scrap, Aluminium, Aluminium Cable, Tyres, Batteries, Light Scrap, GI Scrap, Automobile Scrap, Refractory Bricks, Used Lubeoil / Grease Barrels, Wrapper, empty barrels etc. are available at our Units located at Ramapuram Village, Kodad Taluq, Nalgonda Dist & Sreepuram, Boincheruvupalli Village, Peapully Mandal, Kurnool Dist.. Interested parties may participate in the sale. You **may collect tender form** on payment of Rs.1,000/- (non refundable) by DD in favour of "RAIN CEMENTS LIMITED, Hyderabad" **on or before 22.08.2017.**

For further details you may contact:

K.SAMBASIVA RAO
General Manager (M.M.)
RAIN CEMENTS LIMITED
34, Rain Center,
Srinagar Colony,
Hyderabad - 500 073
Ph.040-40401217/ 40401234.
Mobile: 9705807711

EDUCATION

Spot Admissions. B.Sc Agriculture (Maharastra)/ Rajasthan). Homeopathy, MBBS, Abroad. ✆ 91332 89283.

HEALTH CARE

LAPROSCOPIC

TNR లాపరోస్కోపిక్ హాస్పిటల్. డా॥ T.నాగేశ్వరరావు (జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్). అన్నిరకముల ఆపరేషన్‌లు చేయబడును. కడుపు నొప్పి, అపెండిసైటిస్, పైల్స్, హైడ్రోసిల్, హెర్నియా, లివర్ & కిడ్నీ వ్యాధులు. భాస్కర టాకీస్ సెంటర్, నల్లగొండ. సంప్ర॥ ✆ 99595 01027.

REAL ESTATE

LAND FOR SALE

4 1/2 ఎకరముల వ్యవసాయ భూమి యాదగిరి గుట్ట మండలం, వరంగల్ హైవే నుండి 1 1/2 కి.మీ. (భావుపేట) గ్రామం, గుట్ట 8 కి.మీ. సింగిల్ బిట్టు వెంటనే అమ్మబడును. సంప్ర: 9849961224

యాదాద్రి జిల్లా- రామన్నపేట నుండి అమ్మనబోలు రోడ్‌లో మునిపంపుల గ్రా॥ దగ్గర మొత్తం 15 ఎకరాల రోడ్ ఫేసింగ్ ల్యాండ్ అమ్మబడును. 7780496978.

PLOT FOR SALE

Hyd- **సాగర్‌హైవే** ఫేసింగ్ ఆదిభట్ల HMDA లేఅవుట్ LP No-00045/ LO/PLG/HMDA/ 2017, near TCS వండర్‌లా, BDL, అక్టోపస్ 60% లోన్స్. 9603444402.

చిట్యాలకు దగ్గర్లో ప్రపోస్డ్ 200 Ft రోడ్డుకు ఆనుకొని రామన్నపేట మండల హెడ్‌క్వార్టర్స్, జిల్లాకోర్టు, రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో సాయిబృందావనం వెంచర్లో, ఇళ్ళప్రక్కన 133 గజాలు 2.25 లక్షలు. స్పాట్ రిజిస్ట్రేషన్. ★ గ్రూపుగా కొన్నవారికి స్పెషల్ డిస్కౌంట్ కలదు. Ph: 8008393365

SHOP FOR SALE

అంగడిపేట X రోడ్‌లో 1000 గ॥ 26000 Sft. స్లాబ్‌లు అమ్మబడును. 3 హైవేలు, Hyd- సాగర్, Hyd- అమరావతి, జడిచర్ల- కోదాడ. సంప్ర॥ 97045 38633.

మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న రెడిమెడ్ మెన్స్‌వేర్, మెటీరియల్, ఫర్నీచర్‌తో పాటు అమ్మబడును. షాపు: 56,46. రఘురామ కాంప్లెక్స్, రామగిరి, నల్గొండ. ✆ 97006 66545.

TO-LET

COMMERCIAL

నల్లగొండ జిల్లా బస్టాండ్ వెనుక విద్యానగర్‌లో బాలల కోర్టు ఆవరణ గ్రౌండ్ ఫ్లోర్ అన్ని వసతులు గలది ఆఫీసులకు కిరాయికి ఇవ్వబడును. Cont: 8019164309.

JOBS

Wanted Accountant cum Manager, Marketing Executives, TM Drivers & Tipper Drivers, JCB Operators to work & Stay for Crusher & RMC Plant in Narketpally. PH: 7729999725/ 31

Wanted Experienced Team Leader Sal(15k-20k) For Nalgonda & Miryalaguda & Collection Executives (Sal 10k-15k) For Suryapet For DDF Partner Of Bajaj Finance For 2 Wheeler; Contact: 7993769101/ 7207297354. mail: hr@padmasai.in

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 9573602911/ 8341826233.

Hyd లోని ప్రముఖ కంపెనీలు మరియు స్టార్ హోటల్స్ నందు పనిచేయుటకు హెల్పర్స్, ప్యాకర్స్, కిచెన్ క్లీనింగ్ బాయ్స్ క్యాటరింగ్ బాయ్స్ వెంటనే కా॥ జీ: 9-18 వేలు రూం + మీల్స్ ఫ్రీ. వెంటనే సంప్ర: 9700119339.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం॥ ఉద్యోగ నిరుద్యోగ గృహిణిలకు శుభవార్త. వర్క్ చేయుటకు కావలెయును. నెలకు జీతం: 25000/- + కమీషన్ ఇవ్వబడును. 9640549537.

వంటమనుషులు, హాస్టల్ వర్కర్స్, ఆయాలు, వార్డెన్స్, ప్రైమరీ Sub టీచర్లు వెంటనే కావలెను. సంప్ర: చైతన్య విద్యాలయం, దేవరకొండ. ✆ 91603 62176, 97051 83438.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ జీతం: 18,000 ✆ 9703561149, 9676452995.

తాండ్రపాపారాయ వెలమ సత్రం శ్రీశైలంలో పనిచేయుటకు అడ్మిన్ ఆఫీసర్ (50 సం॥ పైబడి డిగ్రీ చదివిన) సూపర్‌వైజర్, కంప్యూటర్ నాలెడ్జ్‌గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం + ఉండుటకు వసతి + ఉచిత భోజనం. ఆల్ ఇండియా వెలమ అసోషియేషన్, హిమాయత్‌నగర్. ✆ 9246559119/ 9160672023

WANTED JOB

TATA Super i ALE నడుపుటకు డ్రైవర్స్ కావలెను. అనుభవం గలవారు, తగిన లైసెన్స్‌తో సంప్ర॥ మానస ఏజెన్సీస్, Near: Water ట్యాంక్, సూర్యాపేట.

FACULTY / TEACHERS

We Are Looking For Maths, English & Science Teachers For An English Medium School. Damaracharla 8008000361

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

TOURS & TRAVELS

కాశీయాత్ర- కాశీ, ప్రయాగ, నైమిశారణ్యం, గయ 9రో॥వ॥భో॥ 6000/- Oct-2 రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 8రో॥ 6200/- వ॥భో॥ 7-9&20-9. సత్యసాయి సేవాసమాజ్ 9618933189

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక, చిత్రంలో గ్రంథాలయ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తదితరులు

సూర్యాపేట అర్బన్, న్యూస్‌టుడే: సంస్కృతిలో భాగంగా ఉన్న సంస్కృతి, సంప్రదాయలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కాపాడుతున్నదని సూర్యాపేట పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన తీజ్ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తీజ్, బోనాలు, బతుకమ్మ వంటి పండుగలకు అధిక ప్రాముఖ్యం ఇచ్చిందని, బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగా గుర్తించి ఏటా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాకు ప్రత్యేక నిధులను కేటాయించటం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తుండటంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే సంస్కృతి, కళలు, నృత్యాలు, వేడుకలకు నిలయం అని గ్రంథాలయ పరిషత్ జిజిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సమావేశంలో పురపాలిక ఉపాధ్యక్షురాలు నేరేళ్ల లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వై. వెంకటేశ్వర్లు, పుర కౌన్సిలర్లు గండూరి పావని, ఆకుల లవకుశ, తహెర్ పాష, పెన్‌పహాడ్ మండల పరిషత్ అధ్యక్షురాలు భూక్య పద్మ, వాంకుడోత్ వెంకన్న, భూక్య విజయ, గండూరి కృపాకర్ పాల్గొన్నారు.

యాదాద్రిలో నేడు

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బాలాలయంలో మంగళవారం వేకువజామున 4 గంటలకు సుప్రభాతం, 4:30 గంటలకు బిందెతీర్థం, ఆరాధన, 5 గంటలకు బాలబోగము, 5:30 గంటలకు సర్వదర్శనములు, 7:30 గంటలకు నిజాభిషేకం, 8 గంటలకు సహస్రనామార్చన, 8:30 గంటలకు సుదర్శన నారసింహహోమం, అనంతరం దర్శనాలు, 9:30 గంటలకు పుష్కరిణి చెంతగల ఆంజనేయస్వామికి ఆకుపూజ, 10:30 గంటలకు బాలాలయంలో శ్రీ లక్ష్మీనరసింహుల నిత్యకల్యాణం, మధ్యాహ్నం 12:30 గంటలకు నివేదన, అనంతరం దర్శనాలు, సాయంత్రం 6 గంటలకు జోడు సేవోత్సవం, రాత్రి 7:20 గంటలకు ఆరాధన, 7:30 గంటలకు అర్చన, 9 గంటలకు ఆరగింపు, 9:45 గంటలకు శయనోత్సవం, ద్వార బంధనం. శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు ఉదయం 8, 10 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తారు.

ఆధ్యాత్మికం

పాతగుట్టలో..

యాదాద్రి దేవస్థానానికి అనుబంధంగా గల పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 5:30 గంటలకు ఆరాధన, బిందెతీర్థం, 6:15 గంటలకు బాలబోగము, 6:45 గంటలకు దర్శనాలు, 8 గంటలకు నిజాభిషేకం, 8:30 గంటలకు సహస్ర నామార్చన, 9 గంటలకు దర్శనాలు, 10:30 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహుల నిత్యకల్యాణం, మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగము, 12:30 గంటలకు దర్శనాలు, మధ్యాహ్నం ఒంటిగంటకు ద్వారబంధనం, 2 గంటల నుంచి ప్రత్యేక దర్శనాలు, 3 గంటలకు ఉభయ దర్శనాలు, సాయంత్రం 5:30 గంటలకు అలంకార సేవోత్సవం, 6:45 గంటలకు ఆరాధన, సహస్ర నామార్చన, 7:30 గంటలకు నివేదన, 8 గంటలకు ద్వార బంధనం.

పంద్రాగస్టు వేడుకలకు సర్వం సిద్ధం



సూర్యాపేట ఎస్పీ కార్యాలయం ఆవరణలో వేడుకల కోసం ఏర్పాటుచేసిన వేదిక

(మొదటి పేజీ తరువాయి) సోమవారం కలెక్టర్ సురేంద్ర మోహన్, ఎస్పీ పరిమళ హణనూతన్ పరిశీలించారు. సాయంత్రంలోపు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించనున్నారు. గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య శాఖ, మిషన్ కాకతీయ, భగీరథ, ఆర్అండబీ, పంచాయతీరాజ్, సంక్షేమ శాఖ, పురపాలిక, ఆరోగ్యశ్రీ, వ్యవసాయ, ఉద్యాన, అటవీ శాఖలు వాటి స్టాళ్లను ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నాయి. ఆహూతులకు ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారు. ఈసారి హరితహారం నిర్వహణలో జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు వచ్చింది. దీంతో హరితహారం కార్యక్రమ విలువను తెలిపే శకటాన్ని ఆకర్షణీయంగా తయారు చేశారు.

అవార్డుల జాబితా విడుదల

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు సోమవారం రాత్రి పురస్కారాలను ప్రకటించారు. వీటిని ఆయా జిల్లాల్లో జరిగే వేడుకల్లో ముఖ్య అతిథులైన ప్రభుత్వ విప్ సునీత, శాసన మండలి ఉపాధ్యక్షుడు నేతి విద్యాసాగర్, మంత్రి జగదీష్‌రెడ్డిల చేతుల మీదుగా అందజేస్తారు. జిల్లాలో అన్ని విభాగాల్లోని ఉద్యోగుల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేకంగా రాష్ట్రస్థాయిలో ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఈ ఏడాది నూతనంగా 'తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ప్రోత్సాహక కార్యక్రమం' కింద గ్రూప్-1, 2, 3, 4 విభాగాల్లో ఒక్కో ఉద్యోగిని ఎంపికచేసి ఒక ఇంక్రిమెంట్, ప్రసంశా పత్రాలను అందించనున్నారు. నల్గొండ జిల్లా నుంచి గ్రూప్-1 విభాగంలో మిర్యాలగూడ ఆర్డీవో కిషన్ రావు, గ్రూప్-2లో మిర్యాలగూడ ఏవో యర్రంశెట్టి జయప్రద ఎంపిక చేశారు. సూర్యాపేట జిల్లాలో గ్రూప్-1లో సూర్యాపేట ఎంపీడీవో నాగిరెడ్డి, గ్రూప్-2లో కలెక్టరేట్‌లో పనిచేస్తున్న తహసీల్దారు ప్రద్యుమ్న, గ్రూప్-3లో అక్కడే టైపిస్టుగా పనిచేస్తున్న వినయ్‌కుమార్, గ్రూప్-4లో సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాపలాదారుగా పనిచేస్తున్న బానోతు స్వామి ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులను అందజేస్తారు. సూర్యాపేట జిల్లాలో 54 విభాగాల్లో 297 మందిని ఎంపికచేశారు. వీరందరికీ సూర్యాపేట కవాతు మైదానంలో జరిగే కార్యక్రమంలో ప్రసంశా పత్రాలను అందజేస్తారు.

ఎత్తిపోతలకు రూ.49 కోట్లు



ఉమ్మడి కొర్రీ..!
రూ.49 కోట్ల ప్రతిపాదనలు పక్కకు
కాగితాల్లోనే 'ఎత్తిపోతల' మార్పు
పులి 'చింత'లు
డబ్బు కోసమే హత్య
ఆరుగురు నిందితుల అరెస్టు

'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

(మొదటి పేజీ తరువాయి) ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 1995లోనే ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రారంభించినందున అనంతర కాలంలో ఏర్పాటుచేసిన ఎత్తిపోతల పథకాలకు పరిహారం చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఐడీసీ అధికారుల ప్రతిపాదనలను పక్కన పెట్టారు. 2014 డిసెంబర్ 2న ఈ విషయంపై 'ఉమ్మడి కొర్రీ' శీర్షికతో 'ఈనాడు'లో వెలువడిన కథనంతో అధికారులు ఏపీ నుంచి నిధులు రాబట్టేందుకు ఒత్తిడి పెంచారు. సూర్యాపేట జిల్లా ఏర్పడ్డాక కలెక్టర్ సురేంద్రమోహన్ నిధుల మంజూరు కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయి.

త్వరలో పనులు ప్రారంభం..

– ఎ.భాషానాయక్ ఈఈ, టీఎస్ ఐడీసీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో ముంపునకు గురవుతున్న నాలుగు ఎత్తిపోతల పథకాలను ఎగువ ప్రాంతాల్లో పునర్నిర్మించేందుకు టెండర్లను పిలుస్తున్నాం. ఈ ప్రక్రియ పూర్తికాగానే పనులను ప్రారంభిస్తాం. గుర్రంబోడు ఎత్తిపోతల పంపు హౌజ్, మోటార్లను మాత్రమే ఎగువ ప్రాంతానికి తరలిస్తాం. నీటిని విడుదల చేసే పైపులైన్ యథావిధిగా ఉంటుంది. అడ్లూరు, రేబల్లె, చింత్రియాల ఎత్తిపోతలను పూర్తిగా పునర్నిర్మిస్తాం. గతంలో ఉన్న ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించేందుకు చర్యలు తీసుకుంటాం.



గుర్రంబోడు ఎత్తిపోతలకు యథావిధిగా ఉంచనున్న పైపులైన్

గప్‌చుప్‌గా గుప్పు గుప్పు

(మొదటి పేజీ తరువాయి) కేంద్రంగా ఈ వ్యవహారం సాగుతోందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఉలిక్కిపడిన వారు దాడులకు సిద్ధమవుతున్నారు.

మనిషిని నిర్వీర్యం చేసే మత్తు పద్దార్థాలలో హుక్కా ఒకటి. దీనికి యువత ఎక్కువగా బానిసలు అవుతున్నారు. కొన్నిరకాల పదార్థాలను కలిపి ఒక పరికరంలో వేసి మండిస్తారు. ఒకసారి పీల్చిన పొగ.. పదిసార్లు పీల్చిన సిగరెట్‌తో సమానంగా మత్తును కలిగిస్తుంది. ఒకసారి హుక్కాకు అలవాటు పడిన వారు దానికి బానిసలుగా మారుతున్నారు. డ్రగ్స్ అంతటి వ్యవహారం కాకపోయినప్పటికీ.. హుక్కాను ప్రభుత్వ పరంగా ముందస్తు అనుమతులు లేకుండా నిర్వహించడం, చిన్నారులు తాగడం చట్టప్రకారం నేరం. ఈనేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ ఛాయలు వెలుగు చూడడంతో పోలీసులు అవాక్కవుతున్నారు.

భువనగిరి కేంద్రంగా..

హుక్కా.. వ్యవహారం భువనగిరి కేంద్రంగా సాగుతోంది. అక్కడున్న కొందరు యువకులు ఏజెంట్లుగా మారి, అక్రమ సంపాదన కోసం హైదరాబాదులోని పాతబస్తీ నుంచి హుక్కాకు అవసరమైన పదార్థాలను తీసుకువచ్చి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఈక్రమంలో భువనగిరి, ఆలేరుల్లోని పలువురు యువకులు బానిసలుగా మారుతున్నారు. పోలీసులు సైతం ఈ వ్యవహారంపై అంతగా దృష్టి సారించక పోవడంతో.. ఈ తతంగం కొద్ది నెలలుగా యథేచ్ఛగా సాగుతోంది. ఆలేరు పట్టణంలోనే చాలామంది యువకులు హుక్కాకు బానిసలయ్యారని పోలీసులు ప్రాథమికంగా గుర్తించడంతో.. పరిస్థితి ఎలాఉందో అర్థమవుతోంది. భువనగిరి చెందిన ఏజెంట్లు జనగామ, వరంగల్ ప్రాంతాలకు హుక్కాకు అవసరమైన సరకులను సరఫరా చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

తుంచి వేస్తేనే..

డ్రగ్స్ వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తున్న క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ మత్తు వ్యవహారం బయట పడడం పోలీసులకు సవాల్ విసిరినట్లైంది. ఈ వ్యవహారంలో భాగస్వాములందరూ.. కేవలం 20 సంవత్సరాల లోపు యువకులే కావడం గమనార్హం. పోలీసులు ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకోకుండా ప్రాథమిక దశలో తుంచి వేస్తేనే ఫలితం ఉంటుంది. లేనిపక్షంలో మరింత మంది యువకులు మత్తు వలలో చిక్కుకుని బానిసలుగా మారే పరిస్థితులున్నాయి.

హా.. 'కృష్ణా'

- నిండుకున్న యడవల్లి జలాశయం
- యాభై రోజులుగా తాగునీటికి ఇబ్బంది పడుతున్న 73 గ్రామాల ప్రజలు



గుండ్రపల్లి గ్రామంలో ఫ్లోరైడ్ నీటినే పట్టుకుంటున్న గ్రామస్థులు

చండూరు, న్యూస్‌టుడే:

చండూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కనగల్ మండలంలోని యడవల్లి జలాశయం నుంచి కృష్ణాజలాలను సరఫరా చేస్తున్నారు. జలాశయంలో నీరు లేకపోవటంతో యాభై రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. ఫలితంగా గ్రామాల్లో తీవ్ర మంచి నీటి ఎద్దడి నెలకొంది. ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్నారు. నీటి శుద్ధీకరణ ప్లాంట్ల వద్దకు వెళ్లి క్యాన్లు, బిందెలతో నీటిని తెచ్చుకొనేందుకు పాట్లు పడుతున్నారు. మరికొంత మంది ప్రైవేటుగా నీటిని కొనుగోలు చేసుకోలేక ఫ్లోరైడ్ నీటినే తాగుతున్నారు. స్థానిక నాయకులు ఇప్పటికే సమస్యను కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేకంగా దృష్టి సారించి నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిలిచిన నీటి సరఫరా

యడవల్లి పంపు హౌజ్ పరిధిలో చండూరు, కనగల్, గుండ్రపల్లి మండలాల్లోని గ్రామాలను కలుపుకొని మొత్తం 73 గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. నిత్యం సుమారుగా 20 లక్షల లీటర్ల నీటిని పంపింగ్ చేస్తున్నారు. యడవల్లి చెరువులో నీరు అడుగంటడంతో జూన్ 26 నుంచి నీటి సరఫరాను నిలిపివేశారు. నీటి సరఫరా లేకపోవటంతో యడవల్లి పంప్‌హౌస్‌తో పాటు బంగారిగడ్డలోని సబ్ పంప్‌హౌస్ మూతపడింది.

కాల్వ లేకపోవటంతోనే సమస్య

యడవల్లి జలాశయానికి శాబ్దుల్లాపురం గ్రామం వద్ద ఉన్న ఏఎమ్మార్పీ కాల్వ నుంచి డి-21 ఉప కాల్వ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. కాల్వ సరిగా లేకపోవటంతో ఏఎమ్మార్పీ కాల్వ వచ్చిన సమయాల్లో యడవల్లి చెర్వు నిండే పరిస్థితి లేకుండా పోయింది. రిజర్వాయర్ సామర్థ్యం 15 అడుగులు కాగా కనీసం మూడు అడుగుల వరకు నీటిని పంపింగ్ చేస్తూనే ఉంటారు. ప్రస్తుతం నీరు అడుగంటి పోయింది. ఇటీవల ఏఎమ్మార్పీ కాల్వను తాగు నీటి అవసరాల కోసం కొన్ని రోజులు వదిలినప్పటికీ యడవల్లి చెరువుకు వచ్చే ఉప కాల్వలు సరిగా లేకపోవటంతో చెరువు నిండలేదు. దీంతో యడవల్లి చెరువు నిండలేదు.

జలాశయం నిండితేనే నీరు

బుచ్చయ్య, కృష్ణాజలాల సూపర్‌వైజర్.

యడవల్లి జలాశయం నిండితే తప్ప నీటిని సరఫరా చేసే పరిస్థితి లేదు. ఏఎమ్మార్పీ కాల్వ రావాలి లేదా వర్షాలు బాగా వచ్చి వరద నీటితో నిండాలి. ఉప కాల్వలు సరిగా లేకపోవటంతో చెరువు నిండటం లేదనే సమస్య ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టిలో ఉంది.



బంగారిగడ్డలో వట్టిపోయిన కృష్ణా జలాల ట్యాంకు

నీటి కోసం కష్టాలు

కృష్ణాజలాల సరఫరా నిలిచి యాభై రోజులు కావటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చండూరుతో పాటు పల్లెల్లోనూ ప్రజలు నీటి కోసం అల్లాడుతూ ప్రైవేటు ప్లాంట్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. మంచినీటిని సరఫరా చేసే ఆటోల కోసం ప్రజలు పడిగాపులు పడుతున్నారు. కృష్ణాజలాలు రాకపోవటంతో ప్రైవేటు వ్యాపారులు దోచుకుంటున్నారు. పది లీటర్ల క్యానుకు రూ. 10 చొప్పున దండుకుంటున్నారు. దీనికి తోడు ఎక్కువ మొత్తంలో నీటిని శుద్ధీకరణ చేసే క్రమంలో కనీస ప్రమాణాలు పాటించకుండానే నీటిని విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

ఫ్లోరైడ్ నీటినే తాగుతున్నాం



ముత్తమ్మ, గుండ్రపల్లి

కొన్ని రోజులుగా కృష్ణాజలాలు రాకపోవటంతో గ్రామ పంచాయతీ నుంచి వస్తున్న ఫ్లోరైడ్ నీటినే తాగుతున్నాం. బిందెలలో ఒక రోజు తర్వాత చూస్తే సుద్ద పేరుకొని పోతుంది. నీటిని తాగితే కాళ్ల నొప్పులు వస్తున్నాయి.

నీటిని కొనుగోలు చేస్తున్నాం



నల్ల వీరయ్య, చండూరు

కృష్ణాజలాల రాకపోవటంతో చాలా బాధలు పడుతున్నాం. ప్రైవేటు వ్యాపారులు క్యాను నీటికి రూ. 10 తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ వద్ద ఉన్న వాటర్ ప్లాంట్ వద్ద రూ. 5 తీసుకుంటుడటంతో దూరమైనా ఇక్కడికి వస్తున్నాం.

చేనేత వస్త్రాలను సగర్వంగా ధరించాలి

- 'న్యూస్‌టుడే'తో మిస్ ఏషియా ఇంటర్నేషనల్ రష్మీఠాకూర్
- పోచంపల్లి, హ్యాండ్లూమ్ పార్క్ వస్త్రాలకు స్వచ్ఛంద ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్-న్యూస్‌టుడే: చేనేత కళాకారుల ప్రతిభను విశ్వవ్యాప్తం చేయడంతో పాటు వారికి చేతినిండా పని కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని పోచంపల్లి, చేనేత పార్క్ వస్త్రాల ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్), మిస్ ఏషియా ఇంటర్నేషనల్ రష్మీ ఠాకూర్ చెప్పారు. పోచంపల్లి, చేనేత పార్క్ వస్త్రాలకు ఉచితంగా ఏడాది పాటు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తాననడంతో చెప్పడంతో కేంద్ర చేనేత, జౌళి శాఖ వారు ఆమెను ఈ మేరకు నియమించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె భూదాన్‌పోచంపల్లి మండలం కనుముకులలోని పోచంపల్లి చేనేత పార్క్‌ను, చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని చేనేత మగ్గాలను సందర్శించారు. 'న్యూస్‌టుడే' ఆమెతో 'ముఖాముఖి' నిర్వహించింది. ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరకాలంలో మహాత్మాగాంధీ చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కోరారు. మళ్లీ అలాంటి పరిస్థితి రావాలి. భారతీయ వారసత్వ సంపద అయిన చేనేత గొప్పదనాన్ని తెలుసుకోవాలి. స్వదేశీ చేనేత వస్త్రాలను సగర్వంగా ధరించాలి. ఆమె చెప్పిన విశేషాలివీ..

కుటుంబ నేపథ్యం..

అమ్మ పేరు ప్రసన్న కరీంనగర్, నాన్న భగవత్ ఠాకూర్ రాజస్థాన్‌లో ఉండే వారు. చాలా సంవత్సరాల క్రితం హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. నేను ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిగ్రీ చేశాను. చెల్లెలు నిష్మా ఠాకూర్ నిఫ్ట్‌లో ఫ్యాషన్ డిజైనింగ్‌లో మూడో సంవత్సరం చదువుతోంది. చిన్నప్పటి నుంచి హైదరాబాద్‌లోనే ఉండటం వల్ల తెలుగు స్పష్టంగా మాట్లాడతాను.

ఫ్యాషన్ రంగం వైపు అడుగులు..

చిన్నప్పటి నుంచి ఫ్యాషన్ రంగంలో రాణించాలని అనుకునేదాన్ని. అదే ఆలోచనతో ఈ రంగం వైపు వచ్చాను. కుటుంబసభ్యులు, స్నేహితులు అందరూ నన్ను ప్రోత్సహించడంతో ఈ రంగంలో రాణించి ఈ స్థాయికి చేరుకోగలిగాను.

ఫ్యాషన్ రంగంలో దక్కిన గౌరవాలు.. పురస్కారాలు

- ప్రస్తుతం మిస్ ఏషియా ఇంటర్నేషనల్, ప్లానెట్ ఇండియా
- మిస్ బ్యూటీఫుల్ స్మైల్ ఇంటర్నేషనల్ • మిస్ ఐస్ ఇంటర్నేషనల్
- మిస్ ఆంధ్రప్రదేశ్ 2014 అవార్డులు దక్కాయి.
- 2015లో మిస్ ఇండియా పోటీల్లో తెలంగాణ ట్యాగ్ వేసుకొని పోటీల్లో పాల్గొన్న తొలి తెలంగాణ అమ్మాయిని.
- ప్రస్తుతం అమెరికా కాలిఫోర్నియాలో జరిగే మిస్ గ్లోబ్-2018 పోటీల్లో పాల్గొంటున్నాను. దాదాపు 80దేశాలకు పైగా మోడళ్లు ఇందులో పాల్గొంటారు.
- కేరళ రాష్ట్రంలో సౌత్ మిస్ ఇండియా పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి నేను ఒక్కదానినే న్యాయనిర్ణేతగా వెళుతున్నాను. ఆ పోటీలకు పోచంపల్లి గౌన్ వేసుకొని వెళతాను.

ప్రచారకర్తగా రావాలన్న ఆలోచన ఎలా వచ్చింది..

చేనేత కళాకారుల పనితనం అద్భుతంగా ఉంది. కానీ వారు కష్టపడుతున్న శ్రమకు తగిన గుర్తింపు రావడం లేదు. వారికి సరైన గుర్తింపు ఫ్యాషన్ రంగం వల్లే సాధ్యమవుతుంది. అందుకని వారి కళానైపుణ్యాన్ని ఫ్యాషన్‌తో మేళవించి సరైన ప్రచారం నిర్వహించాలని ఆలోచనతో స్వచ్ఛందంగా ప్రచారకర్తగా ముందుకు వచ్చాను. హాలీవుడ్ చిత్రాల్లో సైతం పోచంపల్లి వస్త్రాలు వేసుకునేలా నావంతు కృషిచేస్తా.

చేనేతకు చేయూత అందిస్తా..

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించేలా తనవంతు కృషి చేస్తా. వారంలో ఒక్కరోజు కాకుండా మూడు రోజులు చేనేత వస్త్రాలను ధరిస్తే చేనేత ఆర్థికాభివృద్ధికి ధరించిన వారికి ఆరోగ్యంగా ఉంటుంది. చేనేత వస్త్రాల ప్రఖ్యాతి దెబ్బ తినకుండా మంచి ఫ్యాషన్ డిజైనర్లతో డిజైన్ చేయించి చేనేత వస్త్రాలను అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం కలిగించి చేనేతకు చేతినిండా పనికల్పించేందుకు తన వంతు ప్రచారం కల్పిస్తాను.


ప్రస్తుత ఫ్యాషన్ ప్రపంచంలో చేనేత వస్త్రాలకు ఆదరణ

ఇప్పటి ఫ్యాషన్ పరేడ్‌లలో, ఆన్‌లైన్ మార్కెట్‌లో, మెగా మాల్స్‌లో చేనేత వస్త్రాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌కు చెందిన నలుగురైదుగురు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్లు చేనేత వస్త్రాలతో రూపొందించిన గౌన్లు, సూట్లు, ఇతర రకాల దుస్తులు చాలా గొప్పగా ఉన్నాయి. వీటిని చేనేత వస్త్రాలతో తయారంటే నమ్మలేనంత అద్భుతంగా తయారు చేశారు. ఇప్పుడు చేనేతకు ఆదరణ పెరుగుతున్నది. సంప్రదాయ చేనేతకు, ఆధునికతను జోడిస్తే ఇప్పటి తరాన్ని ఆకట్టుకుంటాయి.

ప్రోత్సహించాలి

చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ సహకారం అవసరం. చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించడానికి, నూతన వస్త్రాలను, డిజైన్లను సృష్టించడానికి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలి. చేనేత వస్త్రాల అమ్మకాలు, ఎగుమతులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించింది. చేనేత ప్రోత్సాహక పథకాలు ప్రకటించారు. ఇది సంతోషకరం. వారంలో ఒకరోజు చేనేత ధరించాలని పిలుపునిస్తే చాలా మంది ధరిస్తున్నారు. నేను వారంలో నాలుగైదు రోజులు చేనేత వస్త్రాలే ధరిస్తున్నాను.

నవభారతానికి నాందీ పలుకుదాం



'1942లో మన స్వాతంత్ర్య సమరయోధులు తీసుకున్న 'క్విట్ ఇండియా' సంకల్పం ద్వారా 1947లో భారతదేశానికి స్వరాజ్యం సిద్ధించింది. ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో నవభారత నిర్మాణానికి మనమంతా కదులుదాం'
- భారత ప్రధాని నరేంద్ర మోదీ

రాజపేట, న్యూస్‌టుడే

స్వతంత్ర భారతావని 70 వసంతాలు పూర్తిచేసుకుని, ఈ పంద్రాగస్టుతో 71వ ఏట అడుగిడుతోంది. ప్రధాని మోదీ పిలుపు మేరకు నవభారత నిర్మాణానికి ప్రతిబంధకాలుగా మారుతున్న పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, మతతత్వంలాంటి జాఢ్యాలను రూపుమాపేందుకు యువతరం ముందుకు సాగాలి. ప్రతి ఒక్కరూ స్వార్థ చింతన వీడి దేశం మనకేమిచ్చింది, అనేదానికంటే దేశానికి మనమేం చేశామనే భావనతో ముందుకు సాగితే ప్రధాని కన్నకలలు నిజం చేసినవారమవుతాం. స్వచ్ఛభారతానికి చేరువ అవుతాం. నవభారత నిర్మాణంలో భాగంగా సూచించిన అంశాలను భేరీజు వేస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిస్థితులను వివరించే కథనం.

పేదరికానికి నిరక్షరాస్యతే కారణమా..?

పేదరికానికి ప్రధాన కారణం నిరక్షరాస్యతేనని చెప్పొచ్చు. పూర్వ నల్గొండ జిల్లాలో మొత్తం 7 నగర పాలక సంస్థలు, 1144 రెవెన్యూ గ్రామాలున్నాయి. 70 మండలాల్లో 1159 గ్రామపంచాయతీలున్నాయి. 34,57,424 మంది జనాభా కలిగి ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అక్షరాస్యతశాతం 64.20 ఉంది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 65.53 శాతం, నల్గొండ జిల్లాలో 63.75, సూర్యాపేట జిల్లాలో 64.11 శాతం మాత్రమే ఉండటం విచారకరం. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సాక్షరభారత్, అంగన్‌వాడీకేంద్రాలు, బాలబడుల పేర పలు కార్యక్రమాలు చేపడుతున్నందున అక్షరాస్యతశాతం కొంతమేర పెరగడం సంతోషకరం.

మూఢనమ్మకాల జాఢ్యం తరుముదాం..

ప్రపంచం ఆధునికరంగం వైపు అడుగిడుతున్న తరుణంలో ఇంకా మూఢనమ్మకాల జాఢ్యం వీడటంలేదు. ఫలితంగా జిల్లాలో ఏదోఒక ప్రాంతంలో నిత్యం భ్రూణహత్యలు, బాల్యవివాహాలు, ఆడపిల్లలపై వివక్ష తప్ప నిస్థితి ఉంది. దేవరకొండ, తుర్కపల్లి, సంస్థాన్ నారాయణపురం లాంటి ప్రాంతాల్లోని గిరిజన తండాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. లింగ నిర్ధరణ కేంద్రాలపై మరింత నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల సంక్షేమానికి చేపడుతున్న అభివృద్ధి పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.

ఉగ్రభూతం అంతమొందిద్దాం..

దేశంలో ఎక్కడైనా ఉగ్ర కార్యకలాపాలు, సంచలన రాకెట్‌లు వెలుగు చూసినా వాటి మూలాలు పూర్వ నల్గొండ జిల్లాలో ఏదో చోట వెలుగుచూస్తున్నాయి. నల్గొండకు చెందిన ఒవ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్న క్రమంలో కిడ్నీరాకెట్‌తో సంబంధం ఉన్న గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌కు చెందిన ప్రధానసూత్రధారిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. భువనగిరి ప్రాంతానికి చెందిన గ్యాంగ్‌స్టర్ నయీమ్‌ను 2016 ఆగస్టు 8న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. 2015 ఏప్రిల్ 7న ఆలేరు మండల శివారులో వికారుద్దీన్‌తోసహా ఐదుగురు ఉగ్రవాదులు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించారు. అదే నెల 4వ తేదీన మోత్కూరు మండలం జానకీపురం వద్ద ఇద్దరు ఉగ్రవాదులు, ఎస్సై, కానిస్టేబుల్ మరణించారు. అంతకు ముందు సూర్యాపేట బస్టాండ్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో ఇద్దరు పోలీసులు అసువులు బాశారు.

స్వచ్ఛభారత్ దిశగా అడుగులు..

గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే సదాశయంతో స్వచ్ఛభారత్ మిషన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఒక్కో మరుగుదొడ్డి యూనిట్‌కు రూ.12వేలు చెల్లిస్తోంది. దశలవారీగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని భావించింది. మొదటివిడతలో నల్గొండజిల్లాలో 22 మండలాల్లో 69 పంచాయతీలను ఎంపికచేశారు. ఇప్పటివరకు 4032 యూనిట్లు పూర్తికాగా, 4164 యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 11 మండలాలను 103 పంచాయతీలను ఎంపికచేయగా, 4,250 యూనిట్లు పూర్తయ్యాయి. 16,924 యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 14 మండలాల్లో 148 గ్రామపంచాయతీలను ఈ పథకానికి ఎంపిక చేశారు. 1493 యూనిట్లు పూర్తికాగా, 6,037 యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయి.

ప్రతి మలుపుల మేమున్నాం.. ప్రగతికి ఆమడున్నాం..!

స్వాతంత్ర్యానికి 70 ఏళ్లు



వలిగొండ, న్యూస్‌టుడే:

స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు గడిచింది. మొత్తానికి ఏడు దశాబ్దాలు కాలగర్భంలో కరిగిపోయాయి. ఆగస్టు 15 అంటే యావత్తు భారతావనీ జరుపుకునే జాతీయ పండుగ. పరాయిపాలన దాస్యశృంఖలాల నుంచి సంకెళ్లు తెంచుకుని స్వేచ్ఛను సాధించినప్పటికీ అభివృద్ధి విషయంలో చెప్పుకోదగిన ప్రగతి లేదు. సమస్యల మచ్చలు నేటికీ వేధిస్తూనే ఉన్నాయి. చిన్నారుల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు ఏదోచోట సమస్యల మిరుమిట్లు తొలుస్తూనే ఉన్నాయి. పుట్టినప్పటి నుంచి చావు వరకు.. ఇంటి నుంచి శ్మశానం దాకా.. అన్నట్లు ఇబ్బందులు గుదిబండలా మారాయి. డెబ్బై ఏళ్ల స్వాతంత్ర్య జీవన గమనంలో మన ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిస్థితులను నెమరువేసుకుంటూ ప్రత్యేక కథనం.

> గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం..
> గ్రామం సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉన్నట్లు..
> దేశ భవిష్యత్తు గ్రామాలపైనే ఆధారపడింది..
> ఏ గ్రామాన్ని ఆ గ్రామ ప్రజలే పాలించుకోవాలి..
> స్వాతంత్ర్య భారతంలో ప్రజాస్వామ్యానికి గ్రామ స్వపరిపాలనే పునాది..
> —జాతిపిత మహాత్మా గాంధీ

ఉమ్మడి నల్గొండ జిల్లాకు జాతీయ, ప్రపంచ స్థాయిలో ప్రత్యేకత ఉంది. స్వాతంత్ర్య పోరాటమే కాదు.. తెలంగాణ సాయుధ పోరాటంలోనూ అగ్రగామిగా నిలిచి పోరాటాల ఖిల్లాగా గుర్తింపు పొందింది. భూదానోద్యమంలోనూ కీలక భూమిక పోషించి ఘనతను చాటుకుంది. రావి నారాయణరెడ్డి అంతటి మహానేత ద్వారా జిల్లా పేరు ప్రపంచస్థాయిలో మార్మోగింది. అలాంటి పేరున్న ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో ఏడు దశాబ్దాల వ్యవధిలో సాధించుకున్న ప్రగతి కన్నా రెట్టింపు స్థాయిలోనూ సమస్యలు వేధిస్తున్నాయి. దేశానికి పట్టుకొమ్మలైన పల్లెల్లో అభివృద్ధి పరుగు చెప్పుకోదగిన స్థాయిలో లేదు. నిధులలేమితో పల్లెసీమలు బిక్కుబిక్కుమంటున్నాయి. సంక్షేమం కుంటుపడింది. చేనేత కళతప్పింది. వ్యవసాయం గాడి తప్పింది. వేల సంఖ్యలో ఉన్న మద్యం గొలుసు దుకాణాలు బార్లను తలపిస్తున్నాయి. అధిక శాతం యువత మత్తులోకి జారుకుంటోంది. అనేక గ్రామాల్లో నేటికీ ప్రగతి చక్రం దాఖలాలే కనిపించడం లేదు. ఆరోగ్యం మందగిస్తోంది. ప్రభుత్వ విద్యారంగం అసౌకర్యాల మధ్యన చతికిలపడుతోంది. భావిభారతం బడిబయటే మగ్గుతోంది. చిన్నారులు అమ్మప్రేమకు దూరమవుతున్నారు. అవినీతి ఊడలేస్తోంది. శుభ్రత రోడ్డున పడుతోంది. నిరుద్యోగం పడగ విప్పుతోంది... నిరుద్యోగం పడగా పులు గాస్తోంది.


బడిబయటే భావిభారతం..



అమెరికన్ జాతులైనా.. యూరోపియన్ దేశాలైనా మనదేశ ఔన్నత్యాన్ని గొప్పగా చెప్పుకుంటారు. ఎందుకంటే మనపట్ల వారికున్న గౌరవమే ప్రధాన కారణం. కానీ అందుకు తగినట్లు విద్యారంగం బలంగా లేదు. మన పాలకుల ఘనాపాటి ఏపాటిదో విద్యారంగాన్ని చూస్తే అర్థమవుతుంది. ఉమ్మడి జిల్లాలో 2,294 ప్రాథమిక, 288 ప్రాథమికోన్నత, 680 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 3.23 లక్షల మంది విద్యార్థులు విద్య అభ్యస్తున్నారు. 13,754 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. మరో 1,500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 32 ఆదర్శ పాఠశాలు ఉండగా వీటిలో 90 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో ఉండాల్సిన కనీస వసతులు నేటికీ సమకూరలేదు. మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, వంటగదులు, అదనపు తరగతి గదులు వంటి వసతులు లేక విద్యావ్యవస్థ దిగజారిపోతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 59 మండలాల్లో కలిపి డజనుకు మించి మండల విద్యాధికారులు లేరంటే అజమాయిషీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నో సంస్కరణలు అమలులోకి వస్తున్నా నేటికీ మరో 6 వేల మంది బడిబయట ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

సాగుబడి తడబడి..

ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో వ్యవసాయం సంక్షోభ దిశగా పయనిస్తోంది. జనాభాకు అనుగుణంగా పంట ఉత్పత్తులు లేవు. ఉమ్మడి జిల్లా విస్తీర్ణం 14.24 లక్షల హెక్టార్లు కాగా ఇందులో 65,900 హెక్టార్లలో నిర్మాణాలు, 83,700 హెక్టార్లలో అడవులు, 1,14,800 హెక్టార్లలో వ్యవసాయేతర భూములు, 7,700 హెక్టార్లలో చెట్లు, మరో 29,400 హెక్టార్లలో సాగుకు అనుకూలంగా లేని భూములున్నాయి. మిగిలింది సాధారణ సాగు విస్తీర్ణం. దీనికి అనుగుణంగా సాగు జరగడం లేదు. సమయానుకూలంగా పంట రుణాలు అందడం లేదు.



అవినీతి ఊడలు..

ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిపోయింది. ఇది క్రమంగా వైరస్‌లా విస్తరిస్తోంది. గత 15 సంవత్సరాల వ్యవధిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు 130 మందిని లంచావతారులుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. స్వాతంత్ర్య భారతావనిలో అవినీతి ఊడల్లా మారుతుండటం గమనార్హం.



మత్తులో యువతరం..

యువత చేతుల్లోనే దేశభవిష్యత్తు అంటారు పెద్దలు. కానీ కొంత యువతరం అందుకు భిన్నంగా పెడదారిన పయనిస్తోంది. మత్తులో జోగుతోంది. ఇటీవల గంజాయి ఆనవాళ్లు జిల్లాలో కనిపించడంతో మరింత ఆందోళనకరంగా మారింది. ఉమ్మడి జిల్లాలో 264 మద్యం దుకాణాలు, 25 బార్లు ఉన్నాయి. ఇవే గాకుండా గ్రామాల్లో 3,500కు పైబడి అక్రమంగా గొలుసు దుకాణాల ద్వారా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఏటా రూ.150 కోట్లకు పైబడి మద్యం అమ్మకాలు జరుగుతున్నాయంటే అతిశయోక్తికాదు. దీంతో గ్రామాల్లో ప్రశాంతతకు భంగం వాటిల్లుతోంది. ఏటా మద్యానికి బానిసలైన వారిలో 150 మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారు.



నిరుద్యోగం..



ఉమ్మడి జిల్లా పరిధిలో డిగ్రీ, పీజీతో పాటు ఇతర కోర్సులు పూర్తిచేసి ఉద్యోగవేటలో ఉన్న నిరుద్యోగుల సంఖ్య 1.35 లక్షల మేరకు ఉంది. వీరిలో 90 మంది ప్రభుత్వ కొలువుల పోటీ పరీక్షలకు సిద్ధమై ఎదురు చూస్తున్న వారు కాగా మరో 10 శాతం మంది ప్రైవేటు ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నారు. 180 పరిశ్రమలు టీపాస్ కింద అనుమతులు పొందాయి. ఇవి ప్రారంభమైతే సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి.

ప్రగతి చక్రాలు ఏవీ..?



స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా నేటికీ ఉమ్మడి జిల్లా పరిధిలో 700కు పైబడి గ్రామాలకు ఎర్రబస్సు సౌకర్యం లేదు. ఆర్టీసీ సేవలు అందక ప్రజలు ప్రైవేటు వాహనాల్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకుంది. 100కు పైబడి గ్రామపంచాయతీల పరిధిలో, సుమారు 600 ఆవాస గ్రామాలకు ప్రగతి చక్రాల జాడే లేదు.

పడకేసిన పల్లె వైద్యం..



డబ్ల్యూహెచ్‌వో అంచనా ప్రకారం ప్రతి వెయ్యి మందికి ఓ వైద్యుడు ఉండాలి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 34.85 లక్షల మంది జనాభా కాగా 73 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 20 ఏరియా, ప్రాంతీయ వైద్యశాలలు, ఒక జిల్లా వైద్యశాల ఉంది. 250 మందికి మించి వైద్యులు లేరు. వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా అనేక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సేవలు అందడం లేదు. 65 శాతం మంది మహిళలు రక్తహీనతతో, 47 శాతం మంది మధుమేహ సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. 62 శాతం మంది ఊబకాయం, రక్తపోటు వంటి ఇబ్బందుల్లో ఉన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రుల్ని ఏర్పాటు చేస్తామని చెప్పినా నేటికీ అమలుగాక నిరాశే ఎదురవుతుంది. ప్రాణాంతక సమస్యల నేపథ్యంలో ఇబ్బందులు తప్పడం లేదు. గడిచిన ఆరుమాసాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1,490 మంది స్వైన్‌ఫ్లూ బారిన పడితే 18 మంది మృతిచెందారు. ఇందులో ఉమ్మడి జిల్లాకు చెందిన వారే నలుగురున్నారు. జబ్బుబారిన పడిన వారి వివరాల్ని తక్షణమే తెలుసుకునేందుకువీలుగా ఇ-ఔషధి విధానాన్ని అమలు చేసేందుకు 48 కేంద్రాలను ప్రతిపాదించినా నేటికీ అమలులోకి రాలేదు. జనరిక్ మందుల దుకాణాలు కూడా పత్తాలేకపోవడంతో పల్లె వైద్యం పడకేసినట్లయింది. ప్రతి 500 మందికి ఒక జనరిక్ మందుల దుకాణం ఉండాలనే ప్రధాని యోచన నేటికీ ఫలించలేదు.

కళ తప్పిన చేనేత..



దేశంలో వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద పరిశ్రమగా చేనేతకు గుర్తింపు ఉన్నా అందుకు తగ్గట్టు పరిస్థితులు లేవు. రాష్ట్రపతి పురస్కారాలు, అమెరికా అధ్యక్ష భవనంలో, లండన్ మ్యూజియంలో ప్రదర్శన వంటి ఘనత ఉన్నా చేనేత పరిశ్రమపై ఆధారపడిన సుమారు 22 వేల కుటుంబాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. జిల్లాలో 48 చేనేత, 16 సిల్క్ చేనేత సహకార సంఘాలున్నాయి. పెట్టుబడులు లేక ఇందులో సగానికి పైబడి మూతపడ్డాయి. వీటి పరిధిలో 14 వేలకు పైబడి మగ్గాలు ఉండగా, ఇటీవల అధికారులు జరిపిన సర్వే ప్రకారం సహకేతర రంగంలో 6,951 మగ్గాలు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కేటీఆర్ చేనేత వస్త్రాల్ని ప్రోత్సహించేందుకు నడుం బిగించినా ఇప్పటికిప్పుడు ఫలితాలు వచ్చేనా అనే సందేహాలు నెలకొన్నాయి. అమ్మకాలు లేక నెలంతా శ్రమించినా కనీసం రూ.4 వేలు కూడా గిట్టుబాటుగాక గడిచిన పదేళ్ల వ్యవధిలో సుమారు 120కి పైబడి చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే చేనేత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జాతీయ జెండా రూపొందించింది నడిగూడెం కోటలోనే..

నడిగూడెం, న్యూస్‌టుడే: మన జాతీయ పతాకానికి రూపకల్పన నడిగూడెం రాజావారి కోటలోనే జరిగింది. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య నడిగూడెం రాజా ఆస్థానంలో వ్యవసాయ శాఖ అధిపతిగా పని చేశారు. ఇక్కడ పత్తి పంట మొదటిసారిగా సాగుచేయడంతో ఈ ప్రాంతంలో ఆయన పత్తి వెంకయ్యగా గుర్తింపు పొందారు. ఆ సమయంలోనే జాతీయ జెండాకు నడిగూడెంలో కోటలో రూపకల్పన చేశారు. నాలుగు నమూనాలను రూపొందించారు. కొద్ది మార్పులతో అది జాతీయ జెండాగా రూపకల్పన చెందింది. దీంతో నడిగూడెం రాజావారి కోటకు జాతీయ జెండా రూపకల్పన చేసి ఖ్యాతి దక్కింది.



చారిత్రక కట్టడంగా గుర్తించాలి... జాతీయ జెండా రూపకల్పనతోపాటు నాటి శిల్ప కళాసంపద, కళాకారుల చేతి నగిషీలకు చిహ్నాలుగా ఉన్న కోటలోని సామగ్రి, కట్టడాలు నేటికీ చెక్కుచెదరలేదు. ప్రభుత్వం వీటిని గుర్తించి పురాతన సంపద, చారిత్రక కట్టడాలను భవిష్యత్తు తరాలకు అందించేలా పర్యాటక కేంద్రంగా కోటను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే రాజా వారసులు కోటను ప్రభుత్వానికి అప్పగించేందుకు అంగీకరించారు. సంబంధిత అధికారులు స్పందించి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నది స్థానికుల ఆకాంక్ష.

సమాజ సేవకు అడుగులు

★ ఎంజీయూలో ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల శిక్షణ

★ పాల్గొన్న ఎంజీ, పాలమూరు, కాకతీయ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు



నల్గొండ (ఎంజీయూ), న్యూస్‌టుడే: సమాజాభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలపై సమగ్ర అవగాహన, సమర్థమంతమైన నిర్వహణ కోసం నల్గొండ పరిధిలోని ఎంజీ యూనివర్సిటీలో ఎంజీయూ ఎంపానల్డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 14 వరకు వారం పాటు ఎంజీ, కాకతీయ, పాలమూరు విశ్వవిద్యాలయాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు శిక్షణ నిర్వహించారు. రోజుకో అంశంపై వివిధ యూనివర్సిటీలకు చెందిన పలువురు వక్తలు, విద్యావేత్తలు అవగాహన కల్పించారు. సమాజాభివృద్ధికి సేవకులవుతామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రతిన బూనారు. వారం పాటు ఎంజీయూలో శిక్షణ పొందిన అధికారులను 'న్యూస్‌టుడే' పలకరించింది. వారి మనోభిప్రాయాలు ఇలా ఉన్నాయి..

ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ శిక్షణ పూర్తిచేసుకున్న ప్రోగ్రాం అధికారులతో వీసీ అల్తాఫ్ హుస్సేన్, ఆకుల రవి, తదితరులు

కొత్త విషయాలపై అవగాహన కలిగింది..

సత్యవతి, సూర్యాపేట



ఎంజీయూలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల శిక్షణలో భాగంగా కొత్త విషయాలపై అవగాహన పెంచుకున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహించారు. ఇక నుంచి నా వంతుగా సమాజాభివృద్ధికి కృషి చేస్తాను.

ఎన్ఎస్ఎస్ అంటే ఏంటో తెలిసింది

వీరయ్య, నడిగూడెం



గతంలో ఎన్ఎస్ఎస్ అంటే ఓ మోస్తరుగానే తెలిసేది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నాక తెలియని విషయాలను నేర్చుకున్నాను. ప్రతి ఒక్కరు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తిని ఎన్ఎస్ఎస్ కల్పిస్తోంది. ఎన్ఎస్ఎస్‌తో అభివృద్ధి సాధ్యమనే ఆలోచనకు వచ్చాను. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా విద్యార్థులతో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తాను.

శిబిరాలు ఎలా నిర్వహించాలో అవగతమైంది..

సంగీత, వలిగొండ



ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉంది. ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఎలా నిర్వహించాలి.. ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజలతో ఎలా మమేకం కావాలో తెలిసింది. ఇదే స్ఫూర్తితో పల్లెల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపడతాం.

మొక్కల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు..

చంద్రమోహన్, మంచిర్యాల



ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న తర్వాత ఎన్నో తెలియని విషయాలు నేర్చుకున్నాను. పర్యావరణ పరిరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. మొక్కల ప్రాధాన్యం తెలిసింది. ఎక్కడెక్కడ ఎలాంటి మొక్కలు నాటాలో.. వాటిని ఎలా కాపాడుకోవాలో విడమరిచి చెప్పారు.

ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలి..

రామకృష్ణ, కొత్తగూడెం



సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్‌ను బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు వరం. ఇలాంటి శిబిరాలను మరిన్ని నిర్వహించి సమాజాభివృద్ధిలో అనేక మందిని భాగస్వాములు చేయాలి.

ఎంజీయూనే అందరికీ ఆదర్శం..

అతహార్ అలీ, ఖమ్మం



ఎన్ఎస్ఎస్‌లో ఉత్తమ సేవలు అందించి రెండేళ్ల క్రితం రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎంజీయూ ఎన్ఎస్ఎస్ విభాగమే అందరికీ ఆదర్శం. పని చేస్తే గుర్తింపు దానికదే వస్తుందనేది మరోసారి నిరూపితమైంది. ఇక్కడ ఎంతో మంది వక్తలు వారం రోజులు అన్ని అంశాలపై అవగాహన కల్పించారు.

గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చొచ్చు..

సత్యం, మహబూబ్‌నగర్



సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అందరి బాధ్యత. ఈ శిబిరం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత ఏంటో తెలిసింది. ఎన్ఎస్ఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చవచ్చని అర్థమైంది.

ఇప్పటివరకు 241 మందికి శిక్షణ..

ఆకుల రవి, ఎంజీయూ ఈటీఐ కో ఆర్డినేటర్



ఒత్తిడిని ఎలా అధిగమించాలో, పర్యావరాణాన్ని ఎలా పరిరక్షించాలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు అవగాహన కల్పించాం. సామాజిక కార్యక్రమాల నిర్వహణ, జీవన నైపుణ్యాలు, ఎన్ఎస్ఎస్ అకౌంట్స్, ప్రత్యేక శిబిరాల ప్రాధాన్యం, వ్యక్తిత్వ వికాసం, విద్యార్థులను ఎన్ఎస్ఎస్ వైపు ప్రోత్సహించటం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చాం. ఎంజీయూలో ఇప్పటివరకు 8 ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరాల ద్వారా ఎంజీ, కాకతీయ, పాలమూరు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలకు చెందిన 241 మంది ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారులకు శిక్షణ అందించాం.

ప్రసవ వేదన

★ కాన్పు కోసం ప్రభుత్వ దవాఖానాల చుట్టూ ప్రదక్షిణ

★ శనివారం రాత్రి గర్భంలో శిశువు మృతి

★ సోమవారం రాత్రి వరకు అందని వైద్యం


★ కలెక్టర్ చొరవతో ముందుకు వచ్చిన వైద్యులు

చింతపల్లి, న్యూస్‌టుడే: కాన్పు కోసం ప్రభుత్వ దవాఖానాకు వచ్చిన గర్భిణికి బీపీ, రక్త కణాలు తక్కువగా ఉన్నాయని వైద్యులు సిఫార్సులతో సరిపెట్టారు. సకాలంలో వైద్యం అందించక పోవడంతో గర్భంలోనే శిశువు మృతిచెంది మూడు రోజులుగా ఆ బాలింత ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతోంది. చివరకు కలెక్టర్ చొరవతో శస్త్రచి



నల్గొండ ఆసుపత్రిలో వైద్యం కోసం ఎదురుచూస్తున్న యాదమ్మ

కిత్స చేసేందుకు వైద్యులు ముందుకు వచ్చిన ఘటన సోమవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... చింతపల్లి మండలంలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన గార్లపాటి యాదమ్మ, గెల్వయ్యలది నిరుపేద కుటుంబం. గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. యాదమ్మకు మొదటి కాన్పులో మగశిశువు జన్మించాడు. ఆరోగ్యం సరిగా లేకపోవడంతో జన్మించిన సంవత్సరంలోపు మృతి చెందాడు. రెండో కాన్పు కోసం ఈ నెల 12న(శనివారం) చింతపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రికి రాత్రి 8 గంటల సమయంలో వచ్చారు. సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో స్థానికులు చరవాణి ద్వారా మండల వైద్యాధికారికి సమాచారం అందించడంతో ఇద్దరు ఏఎన్ఎంలను ఆసుపత్రికి పంపించారు. వారు గర్భిణిని పరీక్షించి బీపీ ఎక్కువగా ఉందని,



స్కానింగ్ తీసిన రిపోర్టులు

తాము కాన్పు చేయలేమని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. అక్కడ యాదమ్మకు స్కానింగ్ తీయడంతో గర్భంలో శిశువు మృతిచెందిందని, నల్గొండలోని జిల్లా కేంద్రాసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడికి శనివారం అర్ధరాత్రి 2గంటలకు తరలించారు. నల్గొండలో వైద్య పరీక్షలు నిర్వహించాలంటే స్కానింగ్ అవసరమని, రక్త పరీక్షలు చేయాలని చెప్పడంతో తిరిగి మళ్లీ స్కానింగ్ తీశారు. రక్త పరీక్షలు చేసిన వైద్యులు తెల్ల రక్త కణాలు తక్కువగా ఉన్నాయని, బీపీ ఎక్కువగా ఉందని ఆదివారం ఉదయం చూస్తామని చెప్పి వైద్యులు వెళ్లిపోయారు. ఉదయం వైద్యులు మరోసారి రక్త పరీక్షలు చేయాలని, బీపీ ఎక్కువగా ఉండటంతోపాటు కడుపులోనే శిశువు మృతి చెందిందని తాము శస్త్రచికిత్స చేయలేమని చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం ఆసుపత్రికి వైద్యులు రారని చెప్పడంతో ఆ రాత్రి మొత్తం ఆసుపత్రిలోనే గడిపారు. సోమవారం ఉదయం వైద్యులు నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తీసుకెళ్లాలని, అక్కడ అన్ని రకాల వైద్యం అందిస్తారని తెలపడంతో అంబులెన్స్‌లో మధ్యాహ్నం వెళ్లారు. కామినేనిలో పరీక్షించిన వైద్యులు యాదమ్మ పరిస్థితి విషమంగా ఉందని, హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతోపాటు మూడు రోజులుగా గర్భంలో మృతి చెందిన శిశువుతో విలవిలలాడుతున్న భార్యను చూసిన గెల్వయ్యకు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. హైదరాబాద్‌కు భార్యను తరలించాలంటే ప్రైవేట్ వాహనదారులు రూ.3వేలు అడగటంతో మళ్లీ నల్గొండ బస్టాండ్‌కు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న యాదమ్మ బంధువులు జిల్లా కలెక్టర్ గౌరవ ఉప్పల్‌కు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో ఆయన తక్షణమే స్పందించారు. కలెక్టర్ సూచన మేరకు సోమవారం రాత్రి అంబులెన్స్‌లో గర్భిణిని నల్గొండ జిల్లా కేంద్రాసుపత్రికి తరలించగా... అప్పుడు యాదమ్మకు చికిత్స చేసేందుకు వైద్యులు ముందుకు వచ్చారు. ప్రస్తుతం యాదమ్మకు చికిత్స అందిస్తున్నామని జిల్లా కేంద్రాసుపత్రి సూపరింటెండెంట్ నర్సింగరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆకుపాముల(మునగాల గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఆకుపాముల శివారులో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్ మెట్టుగూడకు చెందిన అలెన్ జాన్(25), అతని స్నేహితులు .రహీమ్, నితిన్, అభిహెక్‌సాల్‌లు విజయవాడలో తన స్నేహితుని వివాహనికి వెళ్ళి తిరిగి వస్తున్నారు. బుల్లెట్ వాహనం పై అలెన్‌జాన్ మరియు రహీమ్‌లు వస్తున్నారు. ఆకుపాముల శివారులో రహీమ్ వాహనాన్ని అతివేగంతో నడపడంతో అలెన్ జాన్ కింద పడ్డారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రహీమ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.నగేష్ తెలిపారు.



మృతి చెందిన అలెన్‌జాన్

రెండు కార్లు ఢీ: మహిళకు గాయాలు

మోతె, న్యూస్‌టుడే: సూర్యాపేట-ఖమ్మం రహదారిపై మోతె పోలీసుస్టేషన్ సమీపంలోని మూలమలుపులో ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్న సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. సంఘటన స్థలంలో ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హైదరాబాదు నుండి ఖమ్మంవైపు వెళ్తున్న కారును ఖమ్మం వైపు నుండి వస్తున్న మరో కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఖమ్మంవైపు వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తల్లో ఖమ్మంకు చెందిన ఉదయ జ్యోతి అనే మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. మరో కారులో ఉన్న చోదకుడికి ఎటువంటి గాయాలు కాలేదు. ప్రమాద సంఘటనలో రెండు కార్లు ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రమాద సంఘటనపై ఇంకా ఎటువంటి ఫిర్యాదు అందలేదని మోతె పోలీసులు తెలిపారు.



మోతె పోలీసుస్టేషన్ వద్ద మలుపులో ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

ఈ పురస్కారం ప్రజలకు అంకితం

నేడు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం అందుకోనున్న డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ



మోత్కూరు, న్యూస్‌టుడే:

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ సినీ గీత రచయిత, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజకు పురస్కారాన్ని అందజేయనుంది. సినీ పరిశ్రమలో 23 ఏళ్లుగా తన కలాన్ని ఎక్కుపెట్టి 1,250 సినిమాలకు 2,250కి పైగా పాటలను అందించిన డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ తెలంగాణ ప్రాంతానికి చెందిన సినీ కవులలో తన పాటకు తొలి జాతీయ అవార్డునందుకున్న ధీశాలి. తన తండ్రి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ప్రజాకవి సుద్దాల హనుమంతు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని తనదైన శైలిలో సినీ గీత రచన చేస్తున్న అశోక్‌తేజ 'న్యూస్‌టుడే'తో సోమవారం ప్రత్యేకంగా ముచ్చటించారు.

న్యూస్‌టుడే: సినీ పరిశ్రమలోకి ఎప్పుడు ప్రవేశించారు. మీ తొలి పాట ఏమిటి?

సుద్దాల అశోక్‌తేజ: 1995లో 'నమస్తే అన్న' సినిమా ద్వారా 'గరంగరం పోరి నా గజ్జెల సవ్వారి'... అన్న పాటతో సినీరంగంలోకి ప్రవేశించాను.

న్యూ: ఇప్పటి వరకు ఎన్ని సినిమాలకు పాటలు రాశారు?

అశోక్‌తేజ: 1,250 సినిమాలకు 2,250 పాటలు రాశాను.

న్యూ: మీకు ఏఏ అవార్డులొచ్చాయి?

అశోక్‌తేజ:. 1996లో 'దళం' సినిమా కోసం రాసిన 'అవ్వ నీకు దండమే'... అన్న పాటకు చెన్నై కళాసాగర్ అవార్డు లభించింది. 1997లో 'ఒసేయ్ రాములమ్మ' సినిమాకు రాసిన 'రామసక్కని రాములమ్మ' అన్న పాటకు మనస్విని పురస్కారం, ఆచార్య ఆత్రేయ గోల్డ్‌మెడల్ లభించింది. 1998లో 'కంటే కూతుర్నే కను'... సినిమాకు రాసిన 'ఆడ కూతురా' అన్న పాటకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డు అందుకున్నాను. 2003లో ఠాగూర్ సినిమాకు రాసిన 'నేను సైతం' అన్న పాటకు జాతీయ అవార్డునందుకున్నాను. ఈ పాటకు వంశీ ఇంటర్నేషనల్ అవార్డు, 2005లో జ్యోతిబాపూలే అవార్డును అప్పటి గవర్నర్ సుశీల్‌కుమార్ షిండే చేతులమీదుగా అందుకున్నాను.

న్యూ: మీ సాహిత్యానికి లభించిన పురస్కారాలేమిటి?

అశోక్‌తేజ: 1985లో నేను రాసిన 'వెలుగురేఖలు' అన్న నవలకు విశాలాంధ్ర పబ్లికేషన్స్ వారు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని ఇచ్చారు. 'మేఘమాల' నాటికకు రాష్ట్ర స్థాయిలో అవార్డు లభించింది. సామాజిక సాహిత్యానికి 2007లో తెలుగు అధికార భాషా పురస్కారం, 2008లో 'నేలమ్మా నేలమ్మా' గేయ రూపకవిత్వానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ పురస్కారం, 2009లో బీఎన్‌రెడ్డి సాహితీ పురస్కారం, 2008లో శ్రీశ్రీ అవార్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గేయ పురస్కారం అందుకున్నాను. 2014లో గీతం యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నాను.

న్యూ: మీకు బాగా పేరుతెచ్చిన పాటలు ఏవి?

అశోక్‌తేజ: కోట్లాది ప్రజల్లో గూడు కట్టుకున్న 'కదులుదాము రండి మనం జన్మభూమికి... కన్నతల్లి పాలరుణం తీర్చడానికి' అన్న పాట లక్షలాది క్యాసెట్ల రూపంలో ఉమ్మడి రాష్ట్రమంతా విడుదలయ్యింది. ఈ పాట రాయడం నా అదృష్టం. ఆ తదుపరి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు కోసం 'తెలంగాణ జయభేరి' పాటలు.

న్యూ: నటనలో కూడా ప్రావీణ్యం ఉన్న మీరు ఇప్పటివరకు ఎన్ని సినిమాల్లో నటించారు?

అశోక్‌తేజ: కుబుసం, మహాయజ్ఞం, హైపర్ తదితర సినిమాల్లో నటించాను.

న్యూ: మీ సంస్థ ద్వారా ఇప్పటివరకు ఎన్నేళ్లుగా 'అమ్మఒడి' పండగ చేస్తున్నారు?

అశోక్‌తేజ: ఏడేళ్లుగా 'అమ్మఒడి' పండగను చేస్తూ, మా సంస్థ సుద్దాల హనుమంతు జానకమ్మ జానపద కళాపీఠం ద్వారా ఏడేళ్లుగా మా అమ్మనాన్నలు సుద్దాల హన్మంతు,. జానకమ్మ పేరున జాతీయ పురస్కారాలను అందజేస్తున్నాను. అలాగే 'మనగుడి' కార్యక్రమం ద్వారా మా స్వగ్రామం సుద్దాలలోని రెండు దేవాలయాలను రూ.55 లక్షలతో అభివృద్ధి చేసే పనులు చివరిదశలో ఉన్నాయి. పొలంబడి ద్వారా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో మా స్వగ్రామంలో రైతులకు ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాం.

న్యూ: మీకు తెలంగాణ ప్రభుత్వం పురస్కారం ప్రకటించడంపై ఎలా స్పందిస్తున్నారు?

అశోక్‌తేజ: ఎంతో సంతోషంగా ఉంది. ప్రజల కోసం, సమాజం కోసం నేను రాసిన సాహిత్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ పురస్కారాన్ని తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నాను. పురస్కారాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి సదా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

న్యూ: మీ కలం నుంచి జాలువారిన 'శ్రమకావ్యం' లక్ష్యమేమిటి?

అశోక్‌తేజ: శ్రమకావ్యాన్ని 150 చోట్ల గానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. ఇప్పటికీ 31 చోట్ల గానం చేశాను.

న్యూ: స్వచ్ఛభారత్ కార్యక్రమాలేమిటి?

అశోక్‌తేజ: స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్‌గా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి ప్రచారకర్తగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాను.

చిగురించిన ఆశలు

సూర్యాపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్నలకు పంటలపై ఆశలు చిగురించాయి. ఇన్నాళ్లు వాడుపట్టిన పత్తి మొక్కలు నిగనిగలాడుతున్నాయి. బోరు బావులు ఉన్నవారు వరినాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వర్షపాతం వివరాలు:

మండలం	నమోదైన వర్షపాతం (మిల్లీమీటర్లలో..)	మండలం	నమోదైన వర్షపాతం (మిల్లీమీటర్లలో..)
1. మునగాల	72.4	10. పెన్‌పహాడ్	27.2
2. నడిగూడెం	60.2	11. నూతనకల్	25.4
3. మోతె	57.2	12. హుజూర్‌నగర్	11.8
4. చివ్వెంల	44.6	13. మేళ్లచెర్వు	11.6
5. జాజిరెడ్డిగూడెం	40.0	14. తుంగతుర్తి	10.6
6. సూర్యాపేట	33.6	15. గరిడేపల్లి	10.2
7. ఆత్మకూర్(ఎస్)	30.0	16. కోదాడ	9.2
8. చిలుకూర్	29.2	17. నెరేడుచర్ల	8.6
9. తుంగతుర్తి	27.	18. మఠంపల్లి	8.4

కొలంబోలో విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: శ్రీలంక రాజధాని కొలంబోలో ఆదేశ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ పర్యాటక సంస్కృతిక పోటీలలో హుజూర్‌నగర్, కోదాడ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించినట్లు రిషి డ్యాన్స్ అకాడమి నిర్వాహకుడు నాగేశ్వర రావు తెలిపారు. పోతురాజు శ్రీజ, కేశబోయిన జ్యోతిర్మయి, కేశబోయిన కిరణ్మయి, తోకల శుష్మ, ఆరే దీశిక ప్రదర్శించిన నృత్యానికి ప్రథమ బహుమతి లభించిందని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి కింద రూ.1లక్ష నగదు బహుమతి, షీల్డులు బహూకరించినట్లు వెల్లడించారు. వరంగల్ ఎంపీ దయాకర్, శ్రీలంక పర్యాటకశాఖ అధికారి బహుమతులను అందజేశారన్నారు. ఈనెల 12, 13 తేదీలలో పోటీలు జరిగాయని.. 26 జట్లు పాల్గొన్నాయని చెప్పారు.



కొలంబోలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

నృసింహుడిని దర్శించుకున్న ప్రముఖులు

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని సోమవారం కొమరవెల్లి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రామకృష్ణారావు, సీఎం భద్రత పర్యవేక్షణ అధికారి రాధాకృష్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయంలో పూజలు చేసినానంతరం అర్చకులు ఆశీర్వదించి స్వామి వారి శేష వస్త్రాలు కప్పి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట సీసీ సురేందర్ రెడ్డి, సురేంద్రాచార్యులు తదితరులున్నారు.

సమాజాభివృద్ధికి తోడ్పడాలి: ఆచార్య వెంకటేశ్వర్లు

ఎంజీయూ, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నల్గొండ పరిధిలోని అన్నెపర్తి ఎంజీ యూనివర్సిటీలో వారం రోజులుగా మహాత్మాగాంధీ, పాలమూరు, కాకతీయ యూనివర్సిటీల ప్రోగ్రాం అధికారులకు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గ్రామీణుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా కళాశాలల యాజమాన్యాలు, ప్రోగ్రాం అధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటు చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఆకుల రవి, కేశవరెడ్డి, రామకృష్ణ, అలీ, సంగీత, సత్యవతి, వెంకన్న, రాంరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఓయూ ప్రొ.వెంకటేశ్వర్లు, ఆకుల రవి తదితరులు

యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ



క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు



ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సోమవారం కూడ భక్తుల రద్దీ కొనసాగింది. దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే క్యూలైన్ల వెంట బారులు తీరారు. భక్తుల రద్దీతో ఆలయం, ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. భక్తుల ఆరాధనలు, నిత్యపూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆలయంలో సంప్రదాయంగా పూజలు కొనసాగాయి. సుప్రభాత సేవతో స్వామి, అమ్మవార్లను మేల్కొలిపిన పూజారులు ప్రతిష్ఠమూర్తులకు హారతిని నివేదించి ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించారు. అనంతరం కవచమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపారు. నిత్యకైంకర్యాలలో భాగంగా సోమవారం శ్రీ స్వామిని ఆరాధిస్తూ అష్టోత్తరం, సుదర్శన నారసింహహోమం, నిత్య కల్యాణం, అలంకార సేవోత్సవాలను సాంప్రదాయంగా నిర్వహించబడ్డాయి. తొలుత వేదమంత్రోచ్చరణలతో శ్రీ సుదర్శన నారసింహహోమం జరిపారు. అనంతరం అలంకరించిన కల్యాణమూర్తులను గజవాహనంపై అధిష్టింపచేసి వైభవంగా సేవోత్సవాన్ని చేపట్టారు. తదుపరి నిత్యకల్యాణోత్సవాన్ని పాంచరాత్ర ఆగమశాస్త్రరీత్యా చేపట్టారు. కల్యాణ విశిష్టతను, వచ్చే పుణ్యఫలంపై ప్రధాన పూజారి భక్తులకు వివరించారు. ఆర్జిత భక్తులకు శ్రీ స్వామి తలంబ్రాలతో పాటు ప్రసాదాలను అందజేశారు. సహస్రనామాలతో ఆరాధిస్తూ జరిపిన అష్టోత్తరంలో భక్తులు కుటుంబ సభ్యులతో పాల్గొని ఆశీస్సులు పొందారు. సాయంత్రం వేళ అలంకార జోడు సేవోత్సవాన్ని ఆలయ ఆచారంగా నిర్వహించారు. రాత్రి ప్రతిష్టమూర్తులకు ఆరాధన జరిపి సహస్రనామార్చన నిర్వహించారు.

శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో...

అనుబంధంగా కొనసాగుతున్న చరమూర్తుల సన్నిధిలో సోమవారం విశిష్టతన రామలింగేశ్వరుడిని ఆరాధిస్తూ మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. బిళ్వపత్రాలతో అర్చించి ఆరాధించారు. స్మార్థ కృష్ణాష్టమి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలను పూజారులు చేపట్టారు. పక్కనే గల శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలలో భక్తులు విశేషంగా పాల్గొని సత్యదేవునికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచారించి పుష్కరిణి చెంతగల ఆంజనేయస్వామికి పలువురు ప్రదక్షిణలు జరిపారు.

ప్రతిభ

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్రాక్‌సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ.143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్యలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ.3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ.21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్ల అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ.2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ - క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ.3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్

విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకోరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్

స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని




15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.



హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
– గాంధీజీ

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరిపేట




బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం

ఆగస్టు సంచికలో

చిలిపి ప్రశ్న



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET GO

బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: **బొమ్మల్లో ఏముంది:** 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn **దాగిన సందేశం:** INDEPENDENCE DAY **చిలిపిప్రశ్న:** కలిపి రాసినప్పుడు! **ఏమిటిది:** Get up and go

17న జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక

మిర్యాలగూడ అర్బన్, హౌసింగ్‌బోర్డు, న్యూస్‌టుడే: తెలంగాణ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న నల్గొండ జిల్లా అండర్-23 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు మిర్యాలగూడ రాజీవ్‌గాంధీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు క్రికెట్ సంఘం జిల్లా శిక్షకులు కావలి వెంకన్న తెలిపారు. సోమవారం మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సొంత తెల్లరంగు క్రీడా దుస్తులు, క్రీడాపరికరాలతో ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు. సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారులు శర్మ, దాసరాజు దుర్గ, నరేంద్రబాబుల పర్యవేక్షణలో ఎంపిక పోటీలు జరుగుతాయని, క్రీడాకారులు 9989168171 నెంబరుకు సంప్రదించాలన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

మిర్యాలగూడ అర్బన్, న్యూస్‌టుడే: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని మిర్యాలగూడ బ్యాడ్మింటన్ సంఘం పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి సీనియర్, జూనియర్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని మండల కేంద్రాల్లో మినీ స్టేడియంలను ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నగరాలకే పరిమితమైన బ్యాడ్మింటన్ క్రీడ ప్రస్తుతం పట్టణ, మండల కేంద్రాలకు వ్యాపించిందని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకు అనుభవం కలిగిన శిక్షకులను నియమించాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు డాక్టర్ అంజయ్య, దండ ప్రభాకర్‌రెడ్డి, సతీష్‌కుమార్, జిల్లా శిక్షకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో బహుమతులు సాధించిన క్రీడాకారులు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్. యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మి, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్రనామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV: **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

మా: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO: **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూయల్డ్.

పొద్దుతిరుగుడులో తెగుళ్ల యాజమాన్యం

పొద్దుతిరుగుడు పంటను ఆశించే తెగుళ్లు, యాజమాన్య పద్ధతులను నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు తోట శ్రీనివాసరావు వివరించారు.

నెక్రోసిస్ తెగులు: ఈ తెగులు పంటను అన్ని కాలాల్లో ఏ దశలోనైన ఆశిస్తుంది. ఇది వైరస్ వల్ల వచ్చే తెగులు, తామరపురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకినప్పుడు ఆకుల మధ్య ఈనె దగ్గరగా ఉండే భాగం నల్లగా మారి, మాడిపోయి ఆకులు వంకరలు తిరిగి ఎండిపోతాయి. తెగులు ఆకు కాడకు, కాండానికి, పువ్వుకు వ్యాపించటం వలన ఆయా భాగాలు నల్లగా మాడి ఎండిపోతాయి. మొక్క సరిగా ఎదగక గిడసబారిపోతుంది. పుష్పం సరిగా విచ్చుకోక మెలి తిరుగుతుంది. పుష్పభాగం దెబ్బతిని విత్తన వృద్ధి జరుగదు. దిగుబడి తగ్గుతుంది.

యాజమాన్యం: వేసవి దుక్కులు చేయాలి. పంట చుట్టు నాలుగు సాళ్లు జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు వేయాలి. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడోక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేసి, తొలిదశలో తామరపురుగు ఆశించకుండా నివారించవచ్చు. పొలంగట్ల మీద వయ్యారి భామ కలుపు మొక్కలను, పొలంలో తెగులు సోకిన పంట మొక్కలను పూత రాక ముందే పీకివేసి కాల్చివేయాలి. లీటరు నీటికి మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లేదా 15 లీటర్ల నీటికి ఇమిడాక్లోప్రిడ్ 6 మి.లీ. కలిపి 15 రోజులకోసారి 3 లేదా 4 సార్లు పిచికారి చేయాలి.

ఆకుమచ్చ తెగులు: పొద్దుతిరుగుడు సాగు చేసిన 50-60 రోజుల వరకు ఈ తెగులు ఆశిస్తుంది. ముదురు గోదుమ, నల్లటి, గుండ్రని లేదా అండాకారపు మచ్చలు మొదట ఆకులపై ఏర్పడి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ మచ్చలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకు అంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. ఈ తెగులు లక్షణాలు ఆకుల పైనే కాకుండ పత్రవృత్తం, కాండం, పువ్వు వెనుక ఉండే ఆకుపచ్చని భాగాలపై ముదురుగోదుమ లేదా నలుపురంగు మచ్చల వలె కన్పిస్తాయి. తెగులు సోకిన పుష్పాలు కుళ్లిపోయే అవకాశం ఉంది. అందువల్ల గింజ నాణ్యత తగ్గి మొలకశాతం



తగ్గుతుంది.

యాజమాన్యం: కిలో విత్తనానికి 2 గ్రా. ఇప్రోడైన్+కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై తొలిదశలో వ్యాధిని గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రా. ఇప్రోడియన్+కార్బండిజమ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ కలిపి 15 వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి.

బూడిద తెగులు: ఆకుల పైన అడుగుభాగాన బూడిద లాంటి పొడితో కప్పబడిన చిన్న మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు అంతా బూడిద లాంటి పొడితో కప్పబడి ఉంటుంది. తెగులు తీవ్రత ఎక్కువైతే ఆకులు పసుపు రంగు లోకి మారి రాలిపోతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి లేదా 1 మి.లీ. డైనోక్యాప్ కలిపి పిచికారి చేయాలి.

తుప్పు తెగులు: చలికాలంలో ఈ తెగులు తీవ్రత అధికంగా ఉంటుంది. ఈ తెగులు మొదట కింది ఆకులపై చిన్న ఇటుక వర్ణపు పొక్కులుగా ఏర్పడి క్రమేపి పైఆకులకు, పుష్పం లోని పచ్చని భాగాలకు వ్యాపిస్తుంది. తెగులు తీవ్రత ఎక్కువైనప్పుడు వ్యాధి సోకిన భాగాలు తుప్పు వర్ణంలోకి మారి ఎండిపోతాయి.

యాజమాన్యం: థైరామ్ లేదా కాప్టాన్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మ్యాంకోజెబ్ 3 గ్రా. లేదా 2 గ్రా. జైనెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తలకుళ్లు లేదా పువ్వుకుళ్లు: ఈ తెగులు ఎక్కువగా పూతదశలో వర్షాలు పడినప్పుడు ఆశిస్తుంది. తెగులు సోకిన పువ్వు కింది భాగం నీటిలో తడిసినట్లుండి తరువాత గోదుమరంగుకు మారుతుంది. ఈ భాగంపై దూదిపింజ లాంటి శిలీంధ్రం పెరుగుతుంది. ఇది పువ్వు అంతా వ్యాపించి పువ్వు కుళ్లిపోయి గింజలు నల్లటి పొడి ముద్దగా మారతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా.+ నీటిలో కరిగే గంధకం 3 గ్రా. కలిపి 10 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

బూజుతెగులు: ఈ తెగులు సోకిన ఆకులు ఈనెల మధ్య పత్రహరితం కోల్పోయి లేత పసుపురంగు లోకి మారుతుంది. ఈనెలు ఉబ్బి ఆకులు కిందకు ముడుచుకొని ఉంటాయి. పుష్పాలు వంధత్వంగా మారి నిటారుగా ఉంటాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి గిడసబారుతాయి.

యాజమాన్యం: మెటలాక్సిల్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై మెటలాక్సిల్ (8 శాతం) 2 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

–న్యూస్‌టుడే, దుగ్గొండి.


మదిని దోచే పూదారి..



కేశరాజుపల్లి వద్ద ..



చర్లపల్లి ఫ్లైఓవర్ వంతెనపై...



పానగల్ బైపాస్ వద్ద అందంగా..

ఇటీవల కురిసిన వర్షాలకు నార్కట్‌పల్లి- అద్దంకి జాతీయ రహదారి డివైడర్‌పై పూలమొక్కలు కనువిందు చేస్తున్నాయి. ఈ రహదారి పూర్తయిన తరువాత నాటిన ఈ మొక్కలు ఏపుగా ఎదిగి గులాబీ రంగులో ఉన్న పువ్వులతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. కనుచూపు మేరలో కనిపించే ఈ రంగుల పూలు ప్రయాణికుల మదిని దోస్తున్నాయి.

- ఈనాడు, నల్గొండ



ఎల్లారెడ్డిగూడెం వద్ద..

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సూర్యాపేట పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తిచేశారు. కవాతు మైదానంలో భద్రతా దళాలు రెండో రోజు సాధన కొనసాగించారు. జిల్లాలో మొదటిసారి జరుగనున్న వేడుకల్లో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఉదయం 9 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం చేయనున్నారు.



సూర్యాపేట ఎస్పీ కార్యాలయం ఆవరణలోని పరేడ్ మైదానంలో కవాతు నిర్వహించే ప్రాంతంలో కంకరపొడిని పోస్తున్న దృశ్యం



స్వాతంత్ర్య వేడుకల కోసం నిర్మిస్తున్న జెండా గద్దె



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్, చిత్రంలో ఎస్పీ పరిమళ, ఆర్డీవో, డీఆర్డీవో ఉన్నారు.

చేతి గోరు పై జాతీయ జెండా



గోరుపై త్రివర్ణ పతాకాన్ని చూపుతున్న కనగల్ మండలం బుడమర్లపల్లికి చెందిన కారింగ్ జానయ్యగౌడ్



తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో 104 మీటర్ల జాతీయజెండా ప్రదర్శన

వాసవిక్లబ్ ఆధ్వర్యంలో 104 మీటర్ల జాతీయజెండా ప్రదర్శన

తిరుమలగిరి, న్యూస్‌టుడే: వాసవిక్లబ్, వాసవిక్లబ్ వనితా ఆధ్వర్యంలో సోమవారం క్లబ్ సభ్యులు 'సుహృద్భావ సందర్శన' కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు 104 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ జాతీయ అధ్యక్షుడు సౌభాగ్య ఆదికేశవన్, డిస్ట్రిక్ట్ గవర్నర్ తోట శాంప్రసాద్, టి.రాంబాబు, జోన్ ఛైర్మన్ పందిరి వాసవి, అంతీర్జాతీయ సభ్యులు బుక్కా శ్రీనివాస్, పసుపర్తి సత్యనారాయణ, బుక్కా లక్ష్మయ్య, వాసవిక్లబ్ అధ్యక్షుడు, వనితా అధ్యక్షుడు జి.హగ్రీవమూర్తి, సోమ శైలజ, ప్రధానకార్యదర్శులు శివకుమార్, శ్వేత, కోశాధికారి నాగరాజు, లక్ష్మి, దారం వెంకన్న, యిమ్మడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.